మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 10 - నవంబర్ - 2026 : పేజీలు 12

ఆయా ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయండి

నూతన కార్పొరేటర్లకు సూచించిన ఎంపి అంబికా



మిగతా 2లో



అనంతపురం నవంబర్ 9 మనంన్యూస్ : ఆయా డివిజన్లో అభివృద్ధికి కృషి చేయాలని నూతనంగా గెలుపొందిన కార్పొరేటర్లకు ఎం.పి.అంబికాలక్ష్మినారాయణ సూచించారు.

జడ్పీటీసీగా పరిటాల శ్రీరామ్ ఘన విజయం...





- 4,182 ఓట్ల మెజార్టీతో జయకేతనం.. తొలి రౌండ్ నుంచే స్పష్టమైన ఆధిక్యం
- తండ్రి పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద డిక్లరేషన్ ఫారం ఉంచి ప్రత్యేక పూజలు
- వెంకటాపురం నివాసాలకు పోటెత్తిన అభిమానులు.. కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహం


ధర్మవరం (రామగిరి)నవంబర్ 9 మనం న్యూస్ : ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ జడ్పీటీసీ ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. నల్లచెరువు జడ్పీటీసీ స్థానంలో మొదటి రౌండ్ నుంచే స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించిన ఆయన.. చివరి రౌండ్ ముగిసే సమయానికి 4,182 ఓట్ల మెజార్టీతో విజయాన్ని ఖరారు చేసుకున్నారు. అధికారులు విజయం ప్రకటించడంతో పరిటాల కుటుంబ అభిమానులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు,

మిగతా 2లో

తెర వెనక వ్యూహాలు పరాకాష్టకు...

అనంతపురం జెడ్పి కుర్చీపై ఎవరి ధీమా వారిదే!

- అనంతపురం జడ్పీ పీఠంపై ముదిరిన 'కూటమి' సమరం: గంజి నాగరాజు వర్సెస్ గంగులకుంట రమణ మధ్య రసవత్తర పోరు!
- అనంతపురం జడ్పీ పీఠంపై రసవత్తర పోరు: నేరుగా తలపడుతున్న గంజి నాగరాజు, గంగులకుంట రమణ!
- ఎవరి బలగాలు వారివే.. అనంత జడ్పీ పీఠం కోసం గంజి నాగరాజు, గంగులకుంట రమణల ముమ్మర లాబీయింగ్!
- కూటమి అధిష్టానానికి తలనొప్పిగా మారిన జడ్పీ పీఠం.. నాగరాజు, రమణల్లో విజేత ఎవరు?
- కాలవ వర్గం వర్సెస్ ఎంపీ వర్గం: అనంత జడ్పీ పీఠం కోసం నువ్వా-నేనా అన్నట్లుగా పోరు!
- ఏకపక్షంగా మారుతున్న అనంత జడ్పీ రాజకీయం: అధిష్టానం ముందడుగు ఎవరి వైపు?



గంజి నాగరాజు — గంగులకుంట రమణ

అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 09 మనంన్యూస్ : అనంతపురం జిల్లా పరిషత్ (జడ్పీ) చైర్మన్ స్థానాన్ని దక్కించుకునేందుకు తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమిలోఅంతర్గత రాజకీయం పరాకాష్ఠకు చేరింది. సార్వత్రిక ఎన్నికల విజయం తర్వాత స్థానిక సంస్థలలో అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం ద్వారా జిల్లాపై తమపట్టునుచాటుకోవాలని భావిస్తున్న కూటమిఅగ్రనేతలకు ఈఎంపికపెద్ద సవాలుగా మారింది. ఇతర ఆశావాహుల పేర్లు ఎంత ప్రచారంలో ఉన్నప్పటికీ, ప్రస్తుతం పీఠం కోసం అసలైన సమరం మాత్రం గంజి నాగరాజు గంగులకుంట రమణ మధ్యే నేరుగా సాగుతోంది. గార్లదిన్నె జడ్పీటీసీ స్థానాన్ని కీలక పోరుగా మలచుకున్న ఈ ఇద్దరు నేతలు చైర్మన్ పదవే లక్ష్యంగా తమ శక్తులన్నీ ఒడ్డుతున్నారు.

ఏకపక్ష పోటీగా మార్చేందుకు వ్యూహాలు: ఎవరి బలాలు వారివే!?ఈ ప్రతిష్ఠాత్మక పీఠాన్ని దక్కించుకోవడానికి ఇరు వర్గాలు తీవ్ర స్థాయిలోనే ముమ్మర లాబీయింగ్ కొనసాగిస్తున్నాయి: గంజి నాగరాజు వర్గం – ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బలం:

మిగతా 2లో

రాజకీయాల కోసం ఇంత దిగజారుడు తనమా..!



- ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించండి
- ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజలకు అండగా ఉంటాం..
- నగర అభివృద్ధి మా ధ్యేయం
- బాధితులను పరామర్శించిన మేయర్ రమేష్ గౌడ్
- మీకు అంత కోపం ఉంటే నాపై దాడి చేయండి
- అనంతపురం నగర మేయర్ రమేష్ గౌడ్

అనంతపురం, నవంబర్ 09, మనంన్యూస్ : కూటమి ప్రభుత్వం రాజకీయాల కోసం ఇంత దిగజారుడు తనంఅవసరమాఅంటూ అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ రమేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. అనంతపురం నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలిచిన కార్యకర్తలను,

మిగతా 2లో



స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంపై హర్షం

- విజయం కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు



అనంతపురం, నవంబర్ 09 మనం బ్యూరో : అనంతపురం జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులు అధిక సంఖ్యలో జడ్పీటీసీ, ఎంపీటీసీ

మిగతా 10లో

ఏర్లపోరుకు అధికారుల సన్నద్ధం.. ఎన్నికల శిక్షణకు శ్రీకారం!

- పారదర్శక ఎన్నికలే లక్ష్యం.. మాస్టర్ ట్రైనర్లకు దిశానిర్దేశం
- మండల స్థాయి ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చేలా ప్రత్యేక కార్యాచరణ



పుట్టపర్తి, నవంబర్ 9 మనంన్యూస్ : గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య పండుగను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, సమర్థతే ప్రధాన లక్ష్యంగా జిల్లా యంత్రాంగం శిక్షణకార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఎన్నికల విధులపై సిబ్బందికి పూర్తి అవగాహనకల్పించి, బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించేలా కార్యాచరణ చేపట్టింది. రెండో విడత గ్రామపంచాయతీ



మిగతా 10లో

ఆయా ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయండి

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతపురం కార్పొరేషన్‌లో విజయం సాధించిన పలు కార్పొరేటర్లు సోమవారం అనంతపురం ఎం.పి. కార్యాలయంలోని ఎంపిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎం.పి.వారిని అభినందించే సత్కరించారు. ఎంపీని కలిసిన వారిలో 14వ డివిజన్ కార్పొరేటర్ అనసూయమ్మ , 35వ డివిజన్ కార్పొరేటర్ నాగేంద్ర ,18వ డివిజన్ కార్పొరేటర్ చిత్రాలరాజేష్ ,10వడివిజన్ కార్పొరేటర్ రెడ్డిశ్వరి ,గార్లదిన్నె మండలంజెడ్పీటీసీ గంజినాగరాజు ,పరిగి ఎంపీటీసీ కే. నాగరాజు , 4వడివిజన్ కార్పొరేటర్ దాసరి కమల తదితరులు పాల్గొన్నారు















తెర వెనక వ్యూహాలు పరాకాష్టకు.. అనంతపురం జెడ్పీ కుర్చీపై ఎవరి ధీమా వారిదే!

గార్లదిన్నె బరిలో ఉన్న గంజి నాగరాజుకు రాయదుర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పూర్తి స్థాయిలో వెన్నుదన్నుగా నిలిచారు. స్థానిక బీసీ సామాజికవర్గ సమీకరణాలు, గ్రామీణ స్థాయిలో ఉన్న బలమైన అనుచరగణం నాగరాజుకు అనుకూలాంశాలుగా మారాయి. పార్టీకి చేసిన సేవలు, ఎమ్మెల్యే కాలవ మద్దతును ఆధారంగా చేసుకుని చైర్మన్ పదవిని నాగరాజుకే కేటాయించాలని ఆయన వర్గం బలంగా డిమాండ్ చేస్తోంది.

గంగులకుంట రమణ వర్గం – ఎంపీ పార్థసారథి మద్దతు:మరోవైపు, అనంతపురం ఎంపీ పార్థసారథి ఆశీస్సులతో గంగులకుంట రమణ తీవ్ర స్థాయిలో పావులు కదుపుతున్నారు. జిల్లా స్థాయి స్థానిక సంస్థల్లో రమణకు ఉన్న సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని ప్రధాన ఆయుధంగా మలచుకున్న ఎంపీ వర్గం, అధిష్ఠానం వద్ద ఆయన అభ్యర్థిత్వాన్ని సమర్థిస్తూ గట్టిగా ఒత్తిడి తెస్తోంది. జిల్లాలో కీలక పదవుల పంపిణీలో తమ వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీ శ్రేణులు పట్టుబడుతున్నాయి.రెండు పెద్ద వర్గాల నడుమ నలిగిపోతున్న 'కూటమి అధిష్ఠానం'ఒకే స్థానం కోసం పార్టీలోని ఇద్దరు అగ్ర ప్రజాప్రతినిధులు (కాలవ శ్రీనివాసులు, ఎంపీ పార్థసారథి) చెరో అభ్యర్థిని రంగంలోకి దించడంతో అధిష్ఠానం తీవ్ర సందిగ్ధంలో పడింది.వర్గ పోరు నివారణ: అధిష్ఠానం ఎవరి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినా, మరొక వర్గంలో అసంతృప్తి చెలరేగే ప్రమాదం ఉందన్న ఆందోళన స్థానిక శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.సామాజిక, ప్రాంతీయ సమతుల్యత: జడ్పీ చైర్మన్ సీటును బీసీ వర్గానికి ఇస్తే జిల్లాలోని ఇతర నియోజకవర్గాల పదవుల కేటాయింపులో ఎలాంటి మార్పులు చేయాలనే దానిపై కసరత్తు ముమ్మరమైంది.ముగ్గురు సభ్యుల నిపుణుల కమిటీ కసరత్తు రాజకీయంగా పరిస్థితి మరింత సంక్లిష్టం కాకుండా నివారించేందుకు కూటమి అధిష్ఠానం ముగ్గురు సభ్యుల నిపుణుల కమిటీనిరంగంలోకి దించింది.ఈ కమిటీ అనంతపురం జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నాయకులు మరియు జెడ్పీటీసీల అంతర్గత అభిప్రాయాలను వ్యక్తిగతంగా సేకరించి రహస్య నివేదికను సిద్ధం చేస్తోంది. అధిష్ఠానం తుది ప్రకటన చేసే వరకు ఉత్కంఠ కొనసాగక తప్పదు. చివరికి ఈ రసవత్తర పోరులో కాలవ శ్రీనివాసులు మద్దతు ఉన్న గంజి నాగరాజు పీఠాన్ని కైవసం చేసుకుంటారా? లేక ఎంపీ పార్థసారథి అండతో గంగులకుంట రమణ కుర్చీని దక్కించుకుంటారా? అనేది కొద్ది రోజులలో తేలనుంది.

రాజకీయాల కోసం ఇంత దిగజారుడు తనమా..!

ఏజెంట్లుగా నిలబడిన వారిపై దాడులు చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలు డివిజన్ ల కార్యకర్తలు, ఏజెంట్లను మేయర్ రమేష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడాలో అని ఆలోచించాలి గాని ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. నిరంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీకి మద్దతుగా నిలబడ్డ ఏజెంట్ల పై ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. ఇలాంటి దాడులు చూస్తుంటే ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడుకోవాలో అనే ఆలోచన కలుగుతుందన్నారు. ఇంత దుర్మార్గంగా ఇళ్లలోకి చొరబడి మహిళలు అని చూడకుండా బూతులు తిడుతూ మిగతా వారిపై దాడి చేసి తలలు పగలగొట్టడం సరికాదు. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారిపై కూడా అక్కడికి వెళ్లి దాడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ దాడులు అన్నింటిని చూస్తుంటే.. మనం అనంతపురంలో ఉన్నామా.. లేక తాలిబన్ దేశంలో ఉన్నామా అని అనిపిస్తుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశాంతమైన వాతావరణం కోరుకుంటుంటే.. కూటమి ప్రభుత్వం అనంతపురం నగరాన్ని నాశనం చేసేందుకే ఇలా చేస్తుందన్నారు. అనంతపురం ప్రశాంతత వాతావరణం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పాటుపడుతుందన్నారు. వైసీపీ నాయకులపై, కార్యకర్తలపై ఎన్ని దాడులు చేసినా.. తలలు పగలగొట్టినా.. అవమానాలను భరిస్తూ అనంతపురం నగరాన్ని ప్రశాంతంగా ఉంచుకుంటామన్నారు. నిన్నటి రోజున నగరంలోని 56వ డివిజన్లో వైసీపీ ఏజెంట్ల ఇళ్లలోకి దూరి దాడి చేసి గాయపరిచారన్నారు. అలాగే కార్పొరేటర్ అభ్యర్థుల పైన కూడా దాడి చేసి నడవలేని పరిస్థితికి తీసుకువచ్చారని, కార్పొరేటర్ అభ్యర్థులపైనే ఇలాంటి దాడులు జరుగుతుంటే సామాన్య ప్రజలకి ఎలా భద్రత ఉంటుందో మనం ఆలోచించాలన్నారు. మీకు అంత కోపం ఉంటే మేయర్ అయిన తనపై దాడి చేయాలని.. పార్టీకి మద్దతుగా నిలబడిన ఏజెంట్ల పై దాడి చేయడం ఏంటని ఎద్దేవా చేశారు. ప్రజలకు మంచి పనులు చేసి అభివృద్ధిని తెల పాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుంటే.. కూటమిప్రభుత్వం మాత్రం వ్యతిరేకంగా దాడులకు దిగడం,కార్యకర్తలు గాయపరచడం జరుగుతుంద న్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల యొక్క మద్దతు చూరగొనలే కానీ గెలిచిన అభ్యర్థుల పైన, ఓడిన అభ్యర్థుల పైన ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. ప్రజా తీర్పును గౌరవించి ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలబడదామని తెలియజేశారు. అనంతపురాన్ని ప్రశాంతంగా ఉంచుకుందాం అని కోరుకుంటూ మనమే ఇలా దాడులు చేసి మరో తాలిబన్ దేశంలా చేద్దామా అని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. ప్రజల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ కార్పొరేటర్ అభ్యర్థులు మీ దగ్గర ఒకరిద్దరు ఉండొచ్చు కానీ.. మా దగ్గర వందల మంది వైసీపీ కార్యకర్తలు ఉన్నారు.. అయినా ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలు చూస్తున్నారని తెలియజేశారు. దీన్ని అలుసుగా తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కూని చేయాలనుకుంటే పరిస్థితులు వేరుగా ఉంటాయని రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఇలాంటి దాడులకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ బలరాం, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్ నాథ్ రెడ్డి, బూత్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల రాధాకృష్ణ, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, మాజీ కార్పొరేటర్లు చంద్ర మోహనరెడ్డి చింత కుంట అమర్ నాథ్, వైసీపీ నాయకులు దామోదర్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీగా పరిటాల శ్రీరామ్ ఘన విజయం...

కూటమి కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

తండ్రి ఘాట్ వద్ద విజయపత్రం.. ప్రత్యేక పూజలు... విజయం అనంతరం పరిటాల శ్రీరామ్ భావోద్వేగపూరితంగా తండ్రి పరిటాల రవీంద్రను స్మరించుకున్నారు. ఫలితాల రోజున అర్ధరాత్రి నల్లచెరువులో ఎన్నికల డిక్లరేషన్ తీసుకున్న ఆయన.. స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, బీజేపీ నాయకుడు పార్థసారథి సహా కూటమి నేతలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అక్కడి నుంచి నేరుగా ఆదివారం తెల్లవారుజామున సుమారు 3 గంటలకు పరిటాల రవీంద్ర ఘాట్‌కు చేరుకున్నారు. తన విజయాన్ని తెలియజేసే డిక్లరేషన్ ఫారాన్ని ఘాట్ వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ ఇలవేల్పు ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. రాజకీయ విజయాన్ని తండ్రి ఆశీస్సులతో ముడిపెడుతూ ఆయన ఘాట్‌ను సందర్శించడం అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తిని కలిగించింది.

రెండు రోజుల పాటు అభినందనల వెల్లువ... విజయం సాధించిన విషయం తెలిసినప్పటి నుంచి ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు పరిటాల శ్రీరామ్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల పరిధిలో విజయం సాధించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు, వివిధ గ్రామాల ప్రజలు ఆయనను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా గెలుపొందినప్రజాప్రతినిధులనుశ్రీరామ్ అభినందించారు. తమపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందించాలని సూచించారు.



కాబోయే జడ్పీ చైర్మన్ అంటూ నినాదాలు... నల్లచెరువు నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో అభిమానులు, కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపైంది. పలువురు ఆయనకు పూలమాలలువేసి,గజమాలలతో ఘనంగా సత్కరించారు. 'కాబోయే జడ్పీ చైర్మన్ పరిటాల శ్రీరామ్' అంటూ నినాదాలు చేశారు. అనంతపురం, వెంకటాపురంలోని పరిటాల నివాసాలు అభిమానులు, కార్యకర్తల రాకతో కిటకిటలాడాయి.

రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్న విజయం... ధర్మవరం నియోజకవర్గంలో పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్న పరిటాల శ్రీరామ్‌కు ఈ జడ్పీటీసీ విజయం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. 4,182ఓట్ల మెజార్టీతో గెలుపొందడం ఆయనకు స్థానికంగా లభించిన మద్దతును చాటుతోంది. మరోవైపు కూటమి నాయకులు, కార్యకర్తల సమష్టి కృషి కూడా ఈ విజయానికి దోహదపడినఅంశంగాపార్టీవర్గాలు భావిస్తున్నాయి. ఈ ఫలితం పరిటాల అభిమానుల్లోనే కాకుండా కూటమి శ్రేణుల్లోనూ రానున్న రాజకీయ పరిణామాలపై కొత్త ఆశలు, ఉత్సాహాన్ని నింపింది.

సోమందేపల్లి టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా సీసీ హరి..

నాయి బ్రాహ్మణుల సంపూర్ణ మద్దతు

సోమందేపల్లి టౌన్ నవంబర్ 9 మనంన్యూస్ : మేజర్ పంచాయతీ టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా సీసీ హరి అన్ని విధాల సరి అయిన వ్యక్తి అని మండల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పేర్కొన్నారు. అధిష్టానం స్థానిక నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో అభ్యర్థి ఎన్నిక లాంచన ప్రాయమే త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని, స్థానిక నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, సభ్యులు ఆదివారం సీసీ హరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎంపిటిసిజెడ్పిటిసి ఎన్నికలలోపలువురు అభ్యర్థుల



కు మద్దతుగా సిసిహరి ప్రచారం చేయడం వారు గెలుపొశీదడం జరిగిందన్నారు. సోమందేపల్లి సమగ్ర అభివృద్ధికి నిరంతరం పాటుపడే నాయకుడు సీసీ హరి అని కొనియాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే నిస్వార్థ నాయకత్వం ఆయన సొంతమని ప్రశంసించారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో సీసీ హరిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి నాయి బ్రాహ్మణులందరం ఐక్యంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల కల్పన, బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆయన నాయకత్వంలోనే సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమపై సంపూర్ణ నమ్మకం ఉంచి మద్దతు పలికినందుకు గాను నాయి బ్రాహ్మణ సోదరులకు సీసీహరిహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బాబయ్య అధ్యక్షుడు మనోహర మూర్తి సంజీవ రాయుడు పాపన్న మరియు సంఘం సభ్యులు, ముఖ్య నాయకులు, యువకులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీటీసీ వనజాక్షి అమర్నాథ్ యాదవ్‌కు ఘన సన్మానం..

సోమందేపల్లి టౌన్ నవంబర్ 9 మనంన్యూస్ : సోమందేపల్లి మండల కేంద్రంలోని 4వ ఎంపీటీసీగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి 473 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించిన వనజాక్షి అమర్నాథ్ యాదవ్ ను శ్రీ వేణుమాధవ్ యాదవ్ వెల్ఫేర్ సొసైటీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఆమె స్వగ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ యాదవ సామా



జిక వర్గ అభివృద్ధికి, కుల బాంధవుల సమస్యల పరిష్కారానికి వనజాక్షి అమర్నాథ్ యాదవ్ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.అదేవిధంగా మండల వ్యాప్తంగా యాదవ సామాజిక వర్గానికి కేటాయించిన రాజకీయ స్థానాల్లో యాదవ అభ్యర్థులను గెలిపించుకునేందుకు యాదవ సంఘం ఐక్యంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:యాదవ సంఘం అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గోపాల్‌యాదవ్,యూత్‌అధ్యక్షులుమైలార్ యాదవ్, ప్రచార కార్యదర్శి రమేష్ యాదవ్, యూత్ ప్రచార కార్యదర్శి నాగరాజ యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు శివశంకర్ యాదవ్, మాజీ కోశాధికారి ధను యాదవ్, రాజగోపాల్ యాదవ్, మంజునాథ్ యాదవ్, సాంబశివ యాదవ్, జగన్నాథ్ యాదవ్, రామంజి యాదవ్, గణేష్ యాదవ్, బద్రి యాదవ్ తదితర యాదవ సోదరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాట యోధుడు..

▪ 30 ఏళ్లుగా పార్టీ వీర విధేయుడు ▪ ఏ ఎన్నిక వచ్చిన అంతా తానే.. ▪ నమ్మకానికి ప్రతిరూపం.. ▪ నూతన ఎంపీపీ నీరుగంటి చంద్రశేఖర్

సోమందేపల్లి టౌన్ నవంబర్ 9 మనంన్యూస్ : తండ్రి అడుగుజాడలలో చిన్నప్పుడే రాజకీయ అరంగ్రేటం. 15 ఏళ్లకే టిడిపి రంగ ప్రవేశం. పరిటాల రవి హయాంలో సోమందేపల్లి మండల యువజన నాయకునిగా నీ రు గంటి చంద్రశేఖర్ తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అంచలంచలుగా సోమందేపల్లి మండల రాజకీయాలలో తరదైన ముద్ర సాధించారు. పలువురు సీనియర్ నాయకుల ప్రోత్సాహం, నాటి మంత్రి పరిటాల రవి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బికే పార్థసారథి, ప్రస్తుతం మంత్రి సవిత అడుగుజాడల్లో పయనిస్తూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేసిన వాల్మీకి ముద్దుబిడ్డ నీరుగంటి చంద్రశేఖర్ కు ప్రస్తుతం జరిగిన ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో, మండల ఎంపీపీగా అవకాశం కల్పించి సోమందేపల్లి పట్టణ ఐదవ ఎంపీటీసీగా రంగంలోకి దింపారు. ప్రత్యక్ష రాజకీయాలలో అరంగేట్రం చేసి ప్రస్తుత ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో అంతా తానే వ్యవహరిస్తూ మండల నాయకుల సహకారంతో టిడిపి ఐదవ ఎంపీటీసీగా 748 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం జరిగింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 5 తర్వాత జరిగే ఎంపీపీ ఎన్నికలలో ఎంపీపీ గా ప్రమాణ స్వీకారం చేయడం లాంచన మే. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అధిష్టానం ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి, గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి, అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొంటున్నారు. తన హయాంలో జరిగిన మొట్ట మొదటి ఎన్నికలలో 100కు 98 శాతం ఫలితాలు సాధించడం ఒక ఎత్తు అయితే, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తీర్చడంలో 100% పని చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలో జరగబోవు పంచాయతీ ఎన్నికలలో మండలంలోని 16 పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే ఘన



విజయం సాధిస్తారని, ఆ దిశలో ఇప్పటికే కార్యాచరణ రూపొందించమని పేర్కొన్నారు. ఏది ఏమైనా భవిష్యత్తులో సోమందేపల్లి మండలాన్ని జిల్లాలోని అగ్రగామిగా నిలప డమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన ఎంపీటీసీ జెడ్పీటీసీలకు, వారి గెలుపులో కీలక పోత్ర పోషించిన టిడిపి సైనికులు, ప్రజలకు, ఓటరు మహాశయులకు అబి వాదాలు అన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు యశోద పాఠశాల విద్యార్థినుల ఎంపిక

ధర్మవరం నవంబర్ 9 మనం న్యూస్ : రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల వాలీబాల్ పోటీలకు యశోద ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశా లకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. అనంతపురంలోని న్యూ టౌన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవంబర్ 8న పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 బాలికల వాలీబాల్ ఎంపిక పోటీల్లో యశోద పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థినులు రిషితా రెడ్డి, సత్య సహస్ర తమ క్రీడా నైపుణ్యాన్ని చాటు కున్నారు. ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించు కున్నారు. ఈనెల 11, 12 తేదీల్లో అల్లూరి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల వాలీబాల్ పోటీల్లో వీరు అనంతపురం జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎం. పృథ్వీరాజ్, ప్రధానోపా ధ్యాయుడు అనూప్ కుమార్ విద్యార్థిను లను అభినం దించారు. రాష్ట్రస్థాయి పోటీ ల్లోనూ విజయం సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరుతీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినుల విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుల బృందాన్ని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.



టీడీపీ ఎంపీటీసీల గెలుపులో సిసిహరి పాత్ర మరువలేనిది..

ఘన సన్మానం చేసిన టిడిపి శ్రేణులు..



సోమందేపల్లి టౌన్ నవంబర్ 9 మనంన్యూస్ : ఇటీవల జరిగిన మండల ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలలో అభ్యర్థులు గెలుపు కోసం తీవ్రంగా తన అనుచర గనంతో కృషిచేసిన తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు, సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సి.సి. హరిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 1, 4, 3 వార్డుల ఎంపీటీసీ అభ్యర్థులు, అదేవిధంగా సోమందేపల్లి జెడ్పిటిసి అభ్యర్థి జయంతి సిద్ధి లింగప్ప అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించారు.అభ్యర్థుల గెలుపునకు పలు రకాల వ్యూహరచనలు చేసి, ఓటర్లను టిడిపి శ్రేణుల వైపు తిప్పడంలో చు రుకైన పాత్ర పోషించి సహకరించి నందుకు గాను స్థానిక బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు సి.సి. హరిని కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీటీసీల భారీ విజయంతో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ఇదే రీతిలో త్వరలో జరగబోవున్న సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కూడా ఘన విజయం సాధిస్తామని నాయకులు ధీమా వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో ఒకటవ ఎంపిటిసి సాయి లీల లఫ్లీ సతీష్, మూడవ ఎంపిటిసి డిఆర్ సోమశేఖర్, నాలుగో ఎంపీటీసీ గొల్ల అమరప్ప ఆయా ప్రాంతాల ముఖ్య నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిబండ ఎంపీపీ రేసులో అనిలమ్మ



గుడిబండ నవంబర్ 8 మనం న్యూస్: గుడిబండ మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలలో సీసీగిరి గ్రామపంచాయతీకి ఎంపీటీసీ స్థానంనుండి ఎస్సీమహిళ రిజర్వ్ కింద అనిలమ్మ 613 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన అనిలమ్మ ఎంపీపీ రేసులో ఉన్నట్లు సమాచారం. గుడిబండ ఎంపీపీ స్థానం ఎస్సీ మహిళా రిజర్వ్ కావడంతో అనిలమ్మ ఆస్థానంపై ఆశలు పెట్టుకున్నట్లు తెలిసింది. గుడిబండ తెదేపాలో తన భర్త మంజునాథ్ ముఖ్య నాయకులుగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కార్యకర్తలను ఉత్తేజ పరచడంతో పాటు అధికారం ఉన్న లేకున్నా తన శాయశక్తులతో పార్టీ కోసం కష్టపడడంలో నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. మండలనాయకుల ఆశీస్సులుకూడా మంజునాథ్కు తోడుఉండటంతో సునీలమ్మకుఎంపీపీ పదవి దక్కే అవకాశం నిండుగా ఉన్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలుఉండగా అందులో 13 ఎంపీటీసీస్థానాలు తేదే పా కైవసం చేసుకోంది మిగిలిన రెండు స్థానాలు వైకాపా దక్కించుకుంది. ఏది ఏమైనా గుడిబండ మండల పరిషత్ అధ్యక్ష పదవి ఎవరిని వరుస్తుందో వేచి చూడాల్సిందే!

రాష్ట్ర స్థాయి క్రీడలకు పీసీ గిరి పాఠశాల విద్యార్థుల ఎంపిక

గుడిబండ నవంబర్ 9 మనం న్యూస్ : గుడిబండ మండలం పిసిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అనంతపురం లో జరిగినా జిల్లా స్తాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన నట్లు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, పిడి చంద్రకళ తెలిపారు. విద్యార్తునులు చైతన్య 9వ తరగతి అండర్-19 కేటగిరి పవిత్ర 8వ తరగతి అండర్-14 కేటగిరిలో ఎంపిక అవ్వడం జరిగింది, వీరు ఈనెల 11 నుండి 13వ తేదీ వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు లో రాష్ట్రస్థాయి లో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారన్నారు.వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంతరెడ్డి పిడి చంద్రకళ పాఠశాల సిబ్బంది అభినందించారు.



తన విజయం కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు

– అమరాపురం జడ్పీటీసీ వలస శివరుద్రప్ప



అమరాపురం, నవంబర్ 09,మనంన్యూస్: అమరాపురం మండలం కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేసిన నన్ను గెలిపించిన మండల యావన్మనంది ప్రజలకు, కూటమి టిడిపి, జనసేన, బీజేపీ నాయకులకు, పసుపు సైనికులకు ముఖ్యంగా ఓటరు దేవుళ్ళకు పేరు పేరున అమరాపురం జడ్పీటీసీ వలస ఎల్. శివరుద్రప్ప ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిల సమిష్టి కృషితో అమరాపురం మండలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఈ ఎన్నికల్లో మండల ప్రజలు తనకు జడ్పీటీసీ గా పట్టం కట్టరన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తనపై ఎంతో అభిమానంతో నమ్మకంఉంచి నన్ను ఆదరించి జడ్పీటీసీగా గెలిపించారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అమరాపురం మండల అభివృద్ధికి తనవంతు బాధ్యతగా శక్తికి మించి పాటుపడుతానని జడ్పీటీసీ ఎల్. శివరుద్రప్ప స్పష్టం చేసారు.

తన విజయం కాంక్షిస్తూ పాటు పడిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు

– ప్రజల నమ్మకం నిలబెట్టుకోవడమే తన ప్రథమ కర్తవ్యం

– మడకశిర జడ్పీటీసీ గుండుమల చంద్రప్ప



మడకశిర, నవంబర్ 09,మనంన్యూస్: ఇటీవలే జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో తన విజయంకోసం పాటుపడిన కూటమి టిడిపి, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు, అభిమానులకు, ముఖ్యంగా ఓటరు దేవుళ్ళకు పేరు పేరున మడకశిర జడ్పీటీసీ గుండుమల చంద్రప్ప హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. సోమ వారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నవంబర్ 5న జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా మడకశిర మండలంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఈ ఎన్నికల్లో పట్టం కడుతూ జడ్పీటీసీ గా నన్ను, 15మంది టిడిపి ఎంపీటీసీఅభ్యర్థులను ఆదరించిఅఖండ మెజార్టీతో గెలిపించినందుకు మరొక్క సారిధన్యవాదాలుతెలిపారు.ఎమ్మెల్యే ఎంఎస్రాజు,మాజీఎమ్మెల్సీ తిప్పేస్వామిల సారథ్యంలో మడకశిర మండలం మరింత అభివృద్ధికి తన వంతు బాధ్యతగా పాటుపడుతానని జడ్పీటీసీ గుండుమల చంద్రప్ప స్పష్టం చేసారు.

గుడిబండ కూటమి కుటుంబ సభ్యులకు మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

– గుడిబండ జడ్పీటీసీ లక్ష్మీదేవమ్మ కెఎన్ పల్లి సురేష్



మడకశిర, నవంబర్ 09, మనంన్యూస్: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా నన్ను ఆదరించి, ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించిన కూటమి టిడిపి, జనసేన,బీజేపీ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు, ముఖ్యంగా మండలంలోని ఓటరు దేవుళ్ళకు పేరు పేరున గుడిబండ జడ్పీటీసీ శ్రీమతి లక్ష్మీదేవమ్మ, తనయుడు టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్ లు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీతిప్పేస్వామిల ప్రత్యేక కృషితో గుడి బండ మండలం అన్ని విధాలుగా జరిగితున్న అభివృద్ధిని చేసి ఈ ఎన్నికల్లో జడ్పీటీసీగా నన్ను, కూటమి టిడిపి ఎంపీటీసీఅభ్యర్థులకుమంచిమెజార్టీలతో గెలిపించినందుకుమండల యావన్మంది ప్రజలకు,కూటమి సైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై ఎంతగానోనమ్మక విశ్వాసంఉంచిన ప్రజలనమ్మకాన్ని వమ్ముచేయకుండా గుడిబండ మండలంఅభివృద్ధికి తమ వంతుబాధ్యతగా పాటు పడుతామని నూతన జడ్పీటీసీశ్రీమతి లక్ష్మీదేవమ్మ, తనయుడు కెఎన్ పల్లి సురేష్లు స్పష్టం చేసారు.

కణేకల్ విద్యుత్ కార్యాలయంలో మద్యం బాటిళ్ల కలకలం!

- కార్యాలయ ఆవరణలో ఎక్కడ చూసినా ఖాళీ సీసాలే.. ఆ శాఖలో పని చేస్తున్న ప్రైవేటు వ్యక్తుల తీరుపై ప్రజల ఆగ్రహం
- ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టాలని స్థానికుల డిమాండ్





కణేకల నవంబర్ 09 మనంన్యూస్ :

ప్రజలకు నిరంతరం సేవలందించాల్సిన ప్రభుత్వ విద్యుత్ కార్యాలయం మద్యం సేవించే వారికి నిలయంగా మారుతోందన్న ఆరోపణలు కణేకల్‌లో కలకలం రేపుతున్నాయి. కార్యాలయ ఆవరణలో ఎక్కడ చూసినా ఖాళీ మద్యం సీసాలు కనిపిస్తుం డటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో పనిచేసేందుకు వస్తున్న కొంతమంది ప్రైవేటు వ్యక్తులే ఈ వ్యవహారానికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. కార్యాలయంలోని సహాయ ఇంజినీరు గది వెనుక భాగంలో ఉన్న మరో గదిలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు పగలు, రాత్రి అనే తేడా లేకుండా తమకు వీలున్న సమయంలో మద్యం సేవిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా మద్యం సేవించిన అనంతరం ఖాళీ సీసాలను పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పడవేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ప్రస్తుతం కార్యాలయానికి పూర్తిస్థాయి సహాయ ఇంజినీరు లేకపోవడం, ఇన్‌ఛార్జి అధికారి అందుబాటులో లేని సమయాల్లో ఈ వ్యవహారాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి.సోమవారం సహాయ ఇంజినీరు గది వెనుక ఉన్న గదిలో ఒక వ్యక్తి ఉండగానే ఆ గదికి తాళం వేయడం గమనార్హమని స్థానికులు పేర్కొంటు న్నారు.ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడంపై ప్రజలు విస్మ యం వ్యక్తంచేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కార్యాలయాన్ని పరిశీలించి, అక్కడ పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తుల వివరాలు, విధుల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల గౌరవాన్ని కాపాడటంతో పాటు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలనిడిమాండ్‌చేస్తున్నారు.దీనిపై ఇంచార్జి ఏఈ సలీంని ఫోన్‌కాల్ ద్వారాసంప్రదించి వివరణ కోరగా ఇది వరకు మా దృష్టికి రాలేదు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అత్యధిక మెజారిటీ సాధించిన రాళ్లపల్లి ఎంపిటిసి విశాలాక్షి

ఎంపిటిసి తనయుడు వర ప్రసాద్‌ను ప్రశంసిస్తున్న ప్రజలు



గుడిబండ నవంబర్ 9 మనంన్యూస్ :

గుడిబండ మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాళ్లపల్లి గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఎంపిటిసి అభ్యర్థి విశాలాక్షి మండలంలో నే అత్యధికంగా 702 ఓట్లు సాధించి మండలంలో నేమొదటి స్థానంలో నిలిచారు. మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగగా ఎవరూ ఊహించని రీతిలో గతంలో ఎవరు సాధించని విధంగా అత్యధికంగా రాళ్లపల్లి ఎంపిటిసిగా 702 ఓట్లు సాధించి సరి కొత్త రికార్డును సృష్టించారని పలువురు విద్యావంతులు మేధావులు ప్రశంసించడం గమనార్హం. మండలంలో అత్యధికంగా మెజార్టీ సాధించి మొదటి స్థానంలో నిలువడమే కాకుండా మడకశిర నియోజకవర్గంలో నీరెండవ స్థానంలో నిలిచి నియోజకవర్గ ప్రజల ప్రశంశల అందుకుంటు న్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం ఎంపీటీసీగా అత్యధికమైన మెజార్టీ సాధించినా ఎంపిటిసి విశాలాక్షి తనయుడు టిడిపి యువ నాయకుడు వరప్రసాద్ తన ఆధ్వర్యంలో జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ అనేఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఆ సంస్థ ద్వారా ఇతోదికంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం ఈ ప్రాంతంలోని ప్రజల పైతనదైన ముద్ర సృష్టించుకోవడం ప్రధాన కారణమనిఈప్రాంత ప్రజలు చర్చించుకుంటు న్నారు. జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వృద్ధులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించడం .పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు వాటర్ బాటిళ్లు ఉచితంగాపంపిణీ చేయడం. గ్రామాల్లోని ప్రజలకు తన సొంత ఖర్చులతో వాటర్ ట్యాంకర్ల ద్వారా ఉచితంగా తాగునీటిని సరఫరా చేయడం. వివిధ పరీక్షల కోసం ఆసుపత్రిలోకి వెళ్లే గర్భవతులకు బాలింతలకు ఉచితఅన్నదానం చేయడం ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయడం వల్ల ప్రజల మన్ననలు.అభిమానం పొందడంతోనే ఈ అఖండ విజయం సాధ్యమైందనే ప్రచారం సర్వత్ర వినిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ చిన్న వయసులోనే తన స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ తన మాతృమూర్తి అఖండ విజయానికి కృషిచేసిన ఎంపీటీసీ విశాలాక్షి తనయుడు వరప్రసాద్ ను ప్రజలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. రాబోయే భవిష్యత్తులో ఈ కుటుంబం మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

ధర్మవరం జడ్పీటీసీగా భీమనేని శ్వేత విజయం...!

- జడ్పీటీసీ దంపతులను గజమాలతో సన్మానం
- పోతుల నాగేపల్లి ఎంపీటీసీ స్థానం తెలుగుదేశం కైవసం...



ధర్మవరం నవంబర్ 8 మనంన్యూస్ :

ధర్మవరం పట్టణంలోని బాలిక జూనియర్ కళాశాలలో శనివారం రాత్రి వరకు కొనసాగిన ఓట్లు లెక్కింపులో భాగంగా జడ్పీటీసీగా భీమనేని శ్వేత ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మానాయక్, మండల పరిషత్ అధికారి వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాలు ఇలా..ధర్మవరం జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భీమనేని శ్వేత 1,046 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. శ్వేతకు 14,118 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి అప్పిరెడ్డి అరుణమ్మకు 13,072 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి సుధారాణికి 171,స్వతంత్ర అభ్యర్థి ముక్కర మమతకు 19 ఓట్లు పోల య్యాయి. నోటాకు 130 ఓట్లు నమోదయ్యాయి.మొత్తం28,103 ఓట్లు పోలవగా, 593 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. గెలుపు అనంతరం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జడ్పీటీసీ భీమనేని శ్వేత, మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి భీమనేని విజయసారథి దంపతులను గజమాలతో సన్మానం చేశారు. అదేవిధంగా ఉత్కంఠంగా కొనసాగిన పోతుల నాగేపల్లి ఎంపీటీసీ స్థానాన్ని తెలుగుదేశం అభ్యర్థి మిద్దె ఈశ్వరమ్మ 78 ఓట్ల ఆదిత్యతో విజేతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, ఏలుక్కుంట్లరమణ,సింగల్‌విండో అధ్యక్షుడు మేకల రామాంజనేయులు, కౌన్సిలర్ భీమనేని ప్రసాద్ నాయుడు,భీమనేని జయసారథి,శివయ్య, బొల్లినేని మధు,దుగ్గెం రవి, తదితరులు పాల్గొన్నారు.





చందకచర్ల గ్రామ అభివృద్ధికి అన్నివిధాలుగా అండగా ఉంటా

- ప్రముఖ వాస్తు పండిట్ చందకచర్ల ధనుంజయ స్వామి



మడకశిర, నవంబర్ 09, మనంన్యూస్: మడకశిర మండలం, చందకచర్ల గ్రామం అన్నివిధాలా అభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని భూమానంద ఆశ్రమం పిఠాది పతి, ప్రముఖ వాస్తు పండిట్ చందకచర్ల ధనుంజయ స్వామి ఆ గ్రామ ప్రజలకు భరోసానిచ్చారు. చందకచర్ల గ్రామ ప్రజలు ఆదివారం మడకశిర పట్టణ సమీపంలోని భూమానంద ఆశ్రమంలో స్వామి వారిని కలిసి చందకచర్ల గ్రామశీలో నెలకున్న వివిధ సమస్యలను స్వామి దృష్టికి తీసుకొచ్చి వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చందకచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని, గ్రామంలో ఉపాధి అవకాశాలు లేక పలువురు కుటుంబాలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమ బాధలను స్వామీజీతో పంచుకున్నామానన్నారు.గత 50 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న మీరు గ్రామ పంచాయతీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని, అందుకు తాము మద్దతుగా నిలుస్తామని గ్రామస్థులు స్వామి వారినిఅభ్యర్థించడంవిశేషం.తన స్వంత గ్రామస్థుల సమస్యలు, ఇబ్బందులను విన్న ధనుంజయ స్వామి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, వారి కష్టాల్లో బాసటగా ఉంటానని భరోసా ఇవ్వడం మంచి శుభపరిణామమని చందకచర్ల గ్రామస్థులు తమ ఆశ భావం వ్యక్తంచేసారు. కార్యక్రమంలో చందకచర్ల గ్రామస్తులు, స్వామి శిష్య బృందం పాల్గొన్నారు.

ధర్మవరం అభివృద్ధికి లక్ష రూపాయల విలువైన వస్తువుల వితరణ



ధర్మవరం నవంబర్ 8 మనంన్యూస్ : పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సంకల్పంతో పథకమూరి కుటుంబం ముందుకు వచ్చి ధర్మవరం మున్సిపాలిటీకి సుమారు రూ.లక్ష విలువైన వస్తువులను అందజేసింది. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు, ఇతర వస్తువుల కొరత ఉందని మున్సిపల్ చైర్మన్ పరిసే సుధాకర్ దృష్టికి రావడంతో పథకమూరి సుబ్బా రాయుడు, రమాదేవి, నరేష్ బాబు, పవన్ స్పందించారు. ఈ మేరకు మున్సిపాలిటీకి అవసరమైన సుమారు రూ.లక్ష విలువైన వస్తువులను సోమవారం మున్సిపల్ చైర్మన్ పరిసే సుధాకర్‌కు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి ఇందులో భాగస్వామ్యం ఉండాలని అన్నారు. “మన ధర్మవరం – మన బాధ్యత, మనఊరినిమనమేఅభివృద్ధి చేసుకుందాం” అనే నినాదంతో పట్టణ ప్రజలు, వ్యాపార వేత్తలు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మున్సిపాలిటీకి అవసరమైన వస్తువులు అందించి సహకరించాలని పిలుపు నిచ్చారు.ప్రజల సహకారంతో ధర్మవరం పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పరిసే సుధాకర్ దాతలైనపథకమూరి కుటుంబసభ్యులను ప్రత్యేకంగా అభినందించిసన్మానంచేశారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



నన్ను ఆదరించి అండగా నిలిచిన ఓటరు దేవుళ్ళకు జగనన్న సైనికులకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హలుకురు కాంతరాజు



అమరాపురం, నవంబర్ 09,మనంన్యూస్: ఇటీవలే జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా అమరాపురం మండలం వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను తమ కొడుకులా ఆదరించి అండగా నిలిచి దీవించిన మండలశీలోని అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, యువతకు, ఓటరు దేవుళ్ళకు, జగనన్న సైనికులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున అమరాపురం జడ్పీటీసీ అభ్యర్థి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాయలసీమ ఎత్తిపోతల పథకం టాస్క్ ఫోర్స్ జిల్లా కో ఆర్డినేటర్, ఎచ్ కె ఆర్ డెవలపర్స్ అధినేత హలుకూరు కాంతారాజు ప్రత్యేక కృతజ్ఞతాభి వందనాలు తెలియ జేశారు. సోమవారం విలేకరులతో అయన మాట్లాడుతూ ప్రత్యర్థుల కుట్ర కుతంత్రాలతో తాను ఓటమి పాలైనప్పటికి నైతికవిజయం అందించిన అమరాపురం మండల ఓటరు దేవుళ్ళకు యావన్మశీది ప్రజలకు, జగనన్న సైనికులకు ఎల్ల వేళల అందుబాటులో ఉంటూ ఈ దుష్ట పాలనను అతమొందించేంత వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని కాంతరాజు ప్రతిన భూనారు. ఎలాంటి కష్టకాలంలో కూడా తన వెన్నంటిఉండి నన్ను ధైర్యంగా నడిపిస్తున్న జగనన్న సైనికులకు, అన్ని వర్గాల ప్రజలకు నేను ఎంతో రుణపడి ఉన్నానన్నారు. మీ అందరి ఋణం తీర్చుకునేందుకు జగనన్న సైనికుడిగా మీలో ఒకడిగా ఉంటూ కస్టమంటే తన చేతనైన సహాయం, సహకారం అందిస్తానని హలుకూరు కాంతరాజు భరోసానిచ్చారు. తనకు జరిగిన నష్టంనకు నేను క్రుంగిపోయే ప్రసక్తే లేదన్నారు. రాబోవు రోజుల్లో మీ అందరి దీవెనలతో ప్రస్తుతం తనకు నష్టం కలిగించిన వారికి వడ్డీతో పాటు చెల్లించే రోజులు దగ్గర పడ్డాయని హలుకూరు కాంతరాజు తెలిపారు. ఏది ఏమైనను అమరాపురం మండలం అన్నివర్గాలప్రజలకు,అక్కా చెల్లెమ్మలకు, అన్నదమ్ములకు, యువతకు,జగనన్న సైనికులకు మరొక్కసారి కాంతరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

పొగాకు రహిత సమాజమే లక్ష్యం...యువతకు అవగాహన



ధర్మవరం నవంబర్ 9 మనంన్యూస్ : జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ‘పొగాకు రహిత యువత శిబిరం–4.0’లో భాగంగా ధర్మవరం పట్టణంలోని కొత్తపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీనిర్వహించారు.వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. పొగాకు వినియోగం ప్రాణాంతకమని, పొగతాగే అలవాటు ఉన్నవారు ఇతరులతో పోలిస్తే సగటున పది సంవత్సరాల ముందే మరణించే ప్రమాదం ఉందని తెలిపారు.పొగాకు వినియోగం వల్ల ఊపిరితిత్తులు, నోరు, గొంతు, స్వరపేటిక క్యాన్సర్లతో పాటు మహిళల్లో పునరుత్పత్తి సమస్యలు, గర్భధారణ సమయంలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించారు. అంతేకాకుండా పుట్టబోయే పిల్లల్లో జన్యుపరమైన, శారీరక లోపాలు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.పొగాకు అలవాటు కాదు.. నిశ్శబ్ద ప్రమాదం అనే సందేశంతో ప్రజల్లో చైతన్యంకల్పించారు.పొగాకు వినియోగాన్ని తగ్గించడం మాత్రమే కాకుండా పూర్తిగా మాని వేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ‘పొగాకుకు గుడ్‌బై.. ఆరోగ్యానికి పునాది’ అనే నినాదంతోభవిష్యత్తులోతాముపొగాకు ఉత్పత్తులను వినియోగించబోమని, తమ కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు కూడా వాటికి దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పొగాకు వినియోగం వల్లకలిగేదుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణఅధికారి శమంతకమణి, మలే రియా ఆరోగ్య సహాయకుడు మోహన్ కుమార్, సీఓ మారుతి,పట్టణప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి విశేష ప్రత్యేక పూజలు



అమరాపురం,నవంబర్ 09, మనంన్యూస్: నొళంబరాజులు పాలించిన అతి పురాతనమైన ప్రసిద్ధి గాంచిన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వరస్వామి వారికి కార్తీక మాసం ప్రారంభం అమావాస్య సందర్భంగా ఆదివారం విశేష ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికీ వివిధ అభిషేకములు, పంచామృతభిషేకంజరిపి, వివిధ పూలు, పూల హారాలతో విశేష అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు.కార్యక్రమంలో ఈప్రాంతావాసులే కాకా ఉమ్మడిఅనంతపురముజిల్లా, కర్నాటకలోని వివిధప్రాంతాలకుచెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిస్వామి వారినిదర్శించుకోవడం విశేషం.

ఆగిన దుర్గమ్మ పూజలు

- అర్చకులు, గ్రామస్తుల మధ్య వివాదం - తండాలో 144 సెక్షన్



బెలుగుప్ప అక్టోబర్ 9 మనంన్యూస్: మండలంలోని బెలుగుప్ప తాండ లో గిరిజనుల ఆరాధ్య దేవతగా కొలిచే దుర్గమ్మ పూజలు ఈయదాది వివాదాస్పదంగా మారాయి. గ్రామానికి చెందిన బళ్లారి దుర్గమ్మ దేవతను రెండు రోజులపాటు పూజలు ఘనంగా నిర్వహిస్తారు. కొన్ని సంవత్సరాల నుండి పూజలు చేస్తున్న అర్చకులు తమకే కావాలని తట్టుపట్టారు. ఈ విషయమై గిరిజన గ్రామస్తులు తాము ఆలయాన్ని నూతనంగా నిర్వహించి అభివృద్ధి చేశామని మీకు సంబంధం లేదని అడ్డు చెప్పడంతో వివాదం నెలకొంది.ఈ విషయమై ఒకరికొకరు దాడులు నిర్వహించుకున్నారు. అర్చకులు ఆలయానికి తాళం వేసి వెళ్లారు. గ్రామంలో శాంతిభద్రత సమస్యలు నెలకొనడంతో ఎస్ఐ శివ ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశారు. ఉరవకొండ రూరల్ సిఐ ఈరన్న గ్రామంలో స్పెషల్ పార్టీ పోలీసులతో పర్యటించి 144 సెక్షన్ విధించి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.



ఇది నా గెలుపు కాదు.. మండల ప్రజల గెలుపు

- అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా

- నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీ మహేంద్ర



బొమ్మనహాల్, నవంబరు 9 మనంన్యూస్ : బొమ్మనహాల్ మండల నూతన జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికైన కె. మహేంద్ర మాట్లాడుతూ తన విజయం వ్యక్తిగత విజయం కాదని, ఇది మండల ప్రజల విజయమని పేర్కొన్నారు. తనపైనమ్మకంతో ఇంతటిమెజార్టీతో గెలిపించిన మండల ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.అలాగే మండల ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి నుంచి ప్రతి ఒక్కరి జీవితాల్లో చీకట్లు తొలగిపోయి సుఖసంతోషాలు, ఆనందాలు, అభివృద్ధి వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలని, మండల ప్రజలందరికీ మంచి రోజులు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

బెలుగుప్ప జెడ్పిటిసిగా చిలకూరి ప్రవీణ్

- తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుపు
- మండల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా
- నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన మండల ప్రజలకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు రుణపడి ఉంటా
- బెలుగుప్ప జడ్పిటిసి చిలకూరి ప్రవీణ్



బెలుగుప్ప అక్టోబర్ 9 మనం న్యూస్: బెలుగుప్ప మండల జడ్పిటిసిగా తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కాలువ పల్లి చిలకూరి ప్రవీణ్ ఎంపికయ్యారు. మండల ప్రజలు తెలుగుదేశంపార్టీ అభ్యర్థి అయిన చిలకూరి ప్రవీణ్ ను 5606 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. వారం రోజులపాటు మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో గడపగడపకు వెళ్లి ఓటర్లను కలుసుకుని తనను జడ్పిటిసిగా గెలిపించాలని కోరడం జరిగింది. యువకుడు, ఉత్సహ వంతుడు, చదువరి అయినా చిలుకూరి ప్రవీణ్ ను మండల ప్రజలు గెలిపించుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి అభ్యర్థిగా గెలిచిన ఆయన మాట్లాడుతూ తాను మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను మంత్రి దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన మండల ప్రజలకు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు ఎంతో రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం



లేపాక్షి,నవంబర్ 09, మనంన్యూస్: లేపాక్షిలో నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయానికి గనిబిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఈడిగ శ్రీరాములుజ్ఞాపకార్థం ఆయన కుమారులు,ఎంపీటీసీ శివశంకర్, విశ్వనాథ్‌లు రూ. 30 వేల నగదు విరాళంగా అందజేశారు.ఆదివారం ఆలయ గురుస్వామి శ్రీనివాసులకు ఈ విరాళాన్ని అందజేసి తమ భక్తి భావాన్ని, దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అం దించిన దాతలను గురుస్వామి శ్రీనివాసులు అభినందించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

భార్య మందలించిందని పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

మద్యం అలవాటు మానుకోవాలని సూచించడంతో విషాద ఘటన..

డి.హీరేహాల్ నవంబర్ 9 మనంన్యూస్: మండల కేంద్రానికి చెందిన గొర్ల ఆంజనేయ (56) అనే రైతు పురుగుల మందు తాగి మృతి చెందాడు. ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ఇలా .. ఆంజనేయ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్య లక్ష్మి, ముగ్గురు కుమారులు ఉన్నారు. గత కొన్నేళ్లుగా మద్యానికి అలవాటు పడిన ఆంజనేయను కుటుంబ సభ్యులు పలుమార్లు మందలించినా మార్పు రాలేదు.ఈ క్రమంలో సోమవారం ఉదయం భార్యతో కలిసి పొలానికి వెళ్లిన ఆంజనేయ మద్యం సేవించాడు. మద్యం మానుకోవాలని భార్య మందలించడంతో మనస్తాపానికి గురై పొలం లోనే పురుగుల మందు తాగాడు. గమనించిన భార్య కేకలు వేయడంతో స్థానికులు అతడిని బళ్లారి ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.



ఆరోగ్య మంత్రి ఇలాకలో వైద్య సేవలీలా...!

- ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపర్చాలి..
- ఆధునిక వైద్య పరికరాలు, పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలి...
- మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ చూపాలని రోగుల విన్నపం..
- సామాజిక మాధ్యమాల ఓ మహిళ తీసిన వీడియో వైరల్...



ధర్మవరం నవంబర్ 9 మనంన్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం 9.30 గంటల సమయానికి కూడా బాహ్య రోగుల విభాగంలో (ఓపీ) వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో రోగులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇటీవల ఓపీ విభాగానికి వచ్చిన ఓ మహిళకు వైద్యులు అందుబాటులో లేకపోవడం, రోగులు బారులు తీరినా పట్టించుకునే సిబ్బంది లేకపోవడంపై ఆమె సామాజిక మాధ్యమాల ద్వారా తన ఆవేదనను వ్యక్తం చేశారు. చిన్నపాటి అనారోగ్య సమస్యలకు సైతం అనంతపురం ఆసుపత్రికి పంపిస్తున్నారని, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలు, రోగ నిర్ధారణ యంత్రాలను ఏర్పాటు చేయడంతోపాటు అన్ని విభాగాలకు అవసరమైన నిపుణులైన వైద్యు లను నియమించాలని రోగులు కోరుతున్నారు. ఓపీ విభాగంలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షణ చేపట్టాలని, అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయాలని కోరుతు న్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అంటే కేవలం భవనం మాత్రమే కాకుండా, ఆపద సమయంలో వైద్యులు, సిబ్బంది, అవసరమైన పరికరాలతో ప్రజలకు నమ్మకమైన వైద్య సేవలు అందించే కేంద్రంగా ఉండాలని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతు న్నారు.ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలుకోరుతున్నారు. అవసరమైన వైద్యు లు,సిబ్బందిని నియమించి, ఆధునిక పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చి పేదలకు నాణ్యమైన వైద్యంఅందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

కేతిరెడ్డి కాలనీలో ఉచిత మొబైల్ ఎక్స్‌రే, వైద్య శిబిరం విజయవంతం

ధర్మవరం, నవంబరు 9 మనం న్యూస్ : ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లి వ్యాధులను ముందుగానే గుర్తించాలనే లక్ష్యంతో ధర్మవరం పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో ఉచిత మొబైల్ ఎక్స్‌రే, ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. లక్ష్మీ చెన్నకేశవపురం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని కేతిరెడ్డి కాలనీ సచివాలయ ప్రాంతంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏరియా వైద్యాధికారి డాక్టర్ జయంతి కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులోనే మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొబైల్ ఎక్స్‌రే ద్వారా క్షయ (టీబీ) వ్యాధి లక్షణాలను గుర్తించడంతో పాటు ఊపిరితిత్తుల పరిస్థితిని పరిశీలిస్తామన్నారు. అదేవిధంగా రక్త పరీక్షల ద్వారా హిమోగ్లోబిన్ శాతం, రక్తహీనతతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను గుర్తించే అవకాశం ఉందని వివరించారు. ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. డాక్టర్ జయంతి కుమార్ పర్యవేక్షణలో నిర్వహించినఈ శిబిరంలో మొబైల్ ఎక్స్‌రే బృందం సభ్యుడు ఎరికిలప్ప, ఎస్‌టీఎల్‌ఎస్ మహమ్మద్ భాష,ఎస్‌టీఎస్‌చంద్రకళ, టీబీహెచ్‌బీ శ్రీనివాసులు (మలేరియా అసిస్టెంట్), సీఓ సునీత, ఏఎన్‌ఎంలు గాయత్రి, సులోచన, సుమలత, ఆశా కార్యకర్తలు అరుణ, లలిత, అంగన్‌వాడీ టీచర్లు పవనేశ్వరి, తనూజ, రమాదేవి, పుష్ప, నాగేశ్వరి, ఐసీటీసీ ఎస్‌ఎంఎంఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్, ఓఆర్‌డబ్ల్యూ వంశీ గంగాధర్ పాల్గొన్నారు.



పాఠశాల స్థాయి పరిశీలకులుగా ఉపాధ్యాయులను నియమిస్తూ..

జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలి

అనంతపురం, నవంబర్ 09, మనంన్యూస్ : మిషన్ మార్చ్ 2027లో భాగంగా పదవ తరగతి ఎస్ఏ-1 పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ, జవాబు పత్రాల మూల్యాంకనం, లీవ్ యాప్లో మార్కుల నమోదు పర్యవేక్షణ కోసం స్కూల్ అసిస్టెంట్ స్థాయి ఉపాధ్యాయులను ఒక మండలం పాఠశాల నుంచి మరొక మండలం పాఠశాలకు పాఠశాల స్థాయి పరిశీలకులుగా నియమించడం జరిగింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఉత్తర్వుల అమలు పాఠశాలల సాధారణ విద్యా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించడంతో పాటు విద్యార్థుల ప్రయోజనాలకు కూడా విఘాతం కలిగించే అవకాశం ఉన్నందున, ఈ ఉత్తర్వులు ఉపసం హరించుకోవాలని ఎస్టీయూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ఏడీ మునీర్ ఖాన్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఉపాధ్యాయులు అందుబాటులో లేని కారణంగా విద్యార్థులు పూర్తి సన్నద్ధంగా లేని పరిస్థితిలో ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు పంపడం వలన విద్యా ప్రమాణాలు మరింత దెబ్బతినే అవకాశం వుంది. ఉపాధ్యాయులచే అవసరమైన సూచనలు,సందేహ నివృత్తి, పునశ్చరణ తరగతులు విద్యార్థులకు అందాల్సిన విద్యా సహకారం నిలిచిపోతుంది. పరీక్షల పర్యవేక్షణ అనంతరం తిరిగి మధ్యాహ్నం తమ పాఠశాలకు హాజరు కావడంఆచరణలోసాధ్యపడని విషయం, ప్రయాణ దూరం, సమయం, రవాణా సౌకర్యాల సమస్యల కారణంగా ఈ విధానం ఉపాధ్యాయులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించే విషయం. ఒకవైపు పాఠశాల విధులను నిర్వహిస్తూ మరోవైపు ఎస్ఏ-1 జవాబు పత్రాల మూల్యాంకనాన్ని కేవలం 3 రోజుల్లోనే పూర్తిచేయాలని, మూల్యాంకనం పాఠ శాల ప్రాంగణంలోనే నిర్వహించాలనడం నాన్యా తాపరమైన ఇబ్బందికరంగా మారుతుంది. కనుక జవాబు పత్రాల మూల్యాంకనానికి వారం రోజుల సమయం ఇవ్వాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుదల, పదవ తరగతి ఫలితాల మెరుగుదలప్రభుత్వ ప్రధాన లక్ష్యాలుగా ఉన్నప్పుడు ఇటువంటి నిర్ణయాలు ఆ లక్ష్యాలకు విరుద్ధంగా మారే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులపై అదనపు పనిభారం మోపడం కంటే విద్యార్థుల ప్రయోజనాలు, బోధనా కార్యక్రమాల నిరంతర కొనసాగింపునకు ప్రాధాన్యతనిస్తూ మా విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ జిల్లా పక్షాన కోరుచున్నామనితెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కమిటీ కన్వీనర్ బి.ఫణి భూషణ్, జిల్లాఆర్థికకార్యదర్శిమల్లికార్జున,జిల్లా ఉపాధ్యక్షుడు మిద్దె మురళి కృష్ణ, జిల్లా నాయకులు మల్లిఖార్జున, గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



భగవద్గీతను చదవండి జీవిత సత్యాన్ని పొందండి



అనంతపురం,నవంబర్ 9,మనంన్యూస్ : వీలున్నప్రతిఒక్కరూ భగవద్గీతను చదివి జీవిత సత్యాన్ని తెలుసుకోవాలంటూ నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ ఎస్.నిర్మల మురళి గారు రెండవసారి భగవద్గీతను చదివి పూర్తి చేశానన్నారు. చదివిన పుణ్యం ట్రస్ట్ సభ్యులందరికీ చెందాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా దీపావళి పండుగను పురస్కరించుకొని కోవూరు నగర్‌లో ఉన్న ఏయిమ్ ఫర్ సేవ శ్రీ స్వామి దయానంద సరస్వతిఆశ్రమంలోవిద్యార్థులకుఅన్నదానంతోపాటు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. తమ ఇంటి తరపున ఈ కార్యక్రమాన్ని సంతోషంగా చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ భగవద్గీతలో మానవ జీవిత సత్యాలను వివరించారన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకునే విధంగా భగవద్గీతను మలిచారన్నారు. హిందూ సాంప్రదాయంప్రకారం వీలున్న ప్రతిఒక్కరు భగవద్గీతను చదవాలని కోరారు. భగవద్గీతను చదవటం ద్వారా ఎంతో మంది జీవితాల్లో మార్పులు వచ్చినసంఘటనలు అనేకంచూసామన్నారు. విద్యార్థి దశ నుంచే భగవద్గీతను చదువుకొని అందులో ఉన్న అంశాలను అర్థం చేసుకోవాలన్నారు. దీపావళి పండుగను అందరూ సంతోషంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి సత్యాత్మనంద, మేనేజర్స్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

మేయర్ రమేష్‌ను కలిసిన జమైతే ఇస్లామీ హింద్ ప్రతినిధులు



అనంతపురం, నవంబర్ 9 మనంన్యూస్ : అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నూతనంగాఎన్నికైన మేయర్ చిట్టూరు రమేష్ గౌడ్‌ను జమైతే ఇస్లామీ హింద్ సభ్యులు ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురాన్ని సుందర నగరంగా, ప్రశాంత నగరంగా తీర్చిదిద్దుతారని కొనియాడారు. మేయర్‌ను కలిసిన వారిలో.. ?పుమైతే ఇస్లామీ హింద్ స్టూడెంట్ వింగ్, యూత్ వింగ్, సిఐఓ ప్రతినిధులు, ఖిద్మాత్ సొసైటీ ప్రతినిధులు ఉన్నారు. అనంతరం మేయర్ రమేష్‌గౌడ్‌ను సన్మానించి, పవిత్ర గ్రంధం ఖురాన్ బహూకరించారు. తదనంతరంఖిద్మాత్‌వర్డ్‌రహిత బ్యాంక్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, జమాతే ఇస్లామిక్ హింద్ రాష్ట్ర విస్తరణ కార్యదర్శి యాసిర్ అహ్మద్, జమాతే ఇస్లామిక్ హింద్ నగర ప్రధాన కార్యదర్శి హాజీ పీరా, ఐవైఎం రాష్ట్ర కార్యదర్శి హబీబ్, ఎసఐఓ నగర కార్యదర్శి నిజాం, సిఐఓ నగర ఇన్‌చార్జ్ జీలానీ, ఖిద్మత్ సొసైటీ డైరెక్టర్ జమీర్ అహ్మద్, సభ్యులు సిరాజ్ అహ్మద్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో యువతి మృతి

ముగ్గురు చిన్నారులు అనాథలు



రాయదుర్గం నవంబర్ 9 మనంన్యూస్ : పట్టణంలోని కణేకల్లు రోడ్డు భగత్‌సింగ్ నగర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న యువతిని త్రాచుపాము కాటేయడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. భగత్‌సింగ్ నగర్‌కు చెందిన పి. ఆయేషా (26) ఆదివారం రాత్రి తన కుటుంబ సభ్యులు, ముగ్గురు పిల్లలతో కలిసి పెనుకుటింట్లో నిద్రిస్తుండగా త్రాచుపాము కాటేసింది. కొద్దిసేపటి తర్వాత పాముకాటును గుర్తించిన ఆమె కుటుంబ సభ్యులకు విషయం తెలియజేసింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బళ్లారిలోని విమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఆయేషా మృతి చెందింది. మృతురాలి భర్త జగళూరులో వాహన చోదకుడిగా పనిచేస్తున్నాడు. తల్లి మృతితో ముగ్గురు చిన్నారులు తల్లిలేని వారిగా మారడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనతో భగత్‌సింగ్ నగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

పసుపు మయం!!

■ బికేఎస్‌లో విజయోత్సవ సంబరాలు ■ ఎంపీపీ, జడ్పీటీసి టీడిపి కైవసంపై నేతల హర్షం



బుక్కరాయసముద్రం నవంబర్ 9, మనంన్యూస్: మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం ఆవరణలో గెలుపొందిన ఎంపీటీసీలను జడ్పిటిసి అభ్యర్థులను సన్మానించేందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, దిగువ శ్రేణి నాయకులు పెద్ద ఎత్తున కదలి వచ్చి గెలుపొందిన అభ్యర్థులకు ఘనంగా సన్మాన సత్కారాలు నిర్వహించారు.ముందుగా అందరూ కదలి వెళ్లి సమీపంలోనే ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నివాళులు అర్పించి అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులను సాదరంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రామలింగారెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొని కార్యక్రమాన్ని కొనసాగించారు, వారు మాట్లాడుతూ టిడిపికి కంచుకోట అయినా బుక్కరాయసముద్రం మండలంలో మరోసారి పచ్చ జెండాను రెపరెపలాడించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎంపీపీ రామకృష్ణ మాట్లాడుతూ ఎంపీపీ అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి , అలాగే మండల నాయకులకు ఆయన మొదటగా కృతజ్ఞతలు తెలియజేస్తూ మా మీద నమ్మకం ఉంచి మాకు ఇంత గొప్ప అవకాశాన్నిచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ నా విధి నిర్వహణలో పార్టీకి గానీ, ఎమ్మెల్యే కు కానీ ఎటువంటి చెడ్డ పేరు ఆపాదించకుండా నా సాయశక్తుల పని చేస్తాననితెలియజేశారు. అంతేకాకుండా మండ లాభివృద్ధి కోసంఅహర్నిశలుపాటుపడి మండలాభివృద్ధిలో నాకంటూ ఒక ప్రత్యేక పేజీని లిఖించుకుంటానని ఎంపీపీ రామకృష్ణ వెల్లడించారు. అనంతరం జడ్పిటిసి ఉజ్జినమ్మ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు, మా మీద నమ్మకం ఉంచి మాకు ఈ సదా అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి నా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని ఈసందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన ఎంపీటీసీలు, మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



అయ్యప్పలకు అన్నదానం

■ నాలుగేళ్లుగా 41రోజులు అయ్యప్పల సేవలో పార్థసారథిరెడ్డి ■ అయ్యప్పకి ప్రత్యేక పూజలు, హాజరైన తహసీల్దార్ మారుతి జడ్పీటీసీ జయంతి సిద్ధ లింగప్ప



సోమందేపల్లి నవంబర్ 9 మనంన్యూస్ : అకుంఠిత దీక్షతో 41 రోజులు అయ్యప్ప స్వామి మాలధారణ చేసి, నిత్యం అయ్యప్ప నామస్మరణ చేస్తూ స్వామి సన్నిధిలో ఉంటున్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు బిజెపి యువ నాయకుడు ఎస్ఆర్ పార్థసారథిరెడ్డి, గత నాలుగేళ్లుగా కార్తీక మాసంలో మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు సోమందేపల్లి లోని శివా నగర్‌లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో గత నాలుగేళ్లుగా 41 రోజులు అన్నదానం నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా సోమవారం 5వ సంవత్సరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు నూతనంగా ఎన్నికైన మండల జడ్పిటిసి జయంతి సిద్ధ లింగప్ప, ఎంపీటీసీలు కన్వీనర్ నడింపల్లి వెంకటేష్ బిజెపి కన్వీనర్ మంజు కూటమి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజల అనంతరం కూటమి నేతలకు సన్మానం చేశారు అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ సభ్యులు, అనంతరం అయ్యప్ప స్వాములకు జడ్పిటిసి కన్వీనర్ ఎంపీటీసీలు బిజెపి కన్వీనర్, నాయకులు అందరితో కలిసి ఎస్ ఆర్ పార్థసారథిరెడ్డి, ఎస్ఆం ర్యశ్వంత్ రెడ్డి స్వాములకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలోగురు స్వామి సుధీర్ రెడ్డి జయచంద్ర రెడ్డి సజ్జప్ప, ఒకటో వార్డ్ ఎంపీటీసీ సాయి లీలా లప్లీసతీష్,రెండో వార్డ్ ఎంపిటిసి రమ్యశ్రీ నాగేంద్ర, మూడో వార్డ్ ఎంపీటీసీ సోమశేఖర్, నాలుగవ వార్డ్ఎంపీటీసీ అమర్నాథ్‌యాదవ్,పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి, గోపాల్ యాదవ్, జనసేన నాగరాజు, వడ్డే శ్రీనివా సులు,బిజెపి సురేష్, బిజెపి సీనియర్ నాయకులు,బిజెపి మాజీకన్వీనర్ సోము, మద్దిలేటి, ఆనంద్‌తదితరకూటమి నాయకులు పాల్గొన్నారు...



ఎన్నికల హామీని నెరవేర్చిన 31వ వార్డు కౌన్సిలర్ జీ. జీనత్

సొంత నిధులతో బోరు వేయించిన ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు.. నీరు లభించడంతో ప్రజల హర్షం



రాయదుర్గం, నవంబరు 9 మనంన్యూస్ : పట్టణంలోని 31వ వార్డులో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని గెలుపొందిన వెంటనే నెరవేర్చేందుకు కౌన్సిలర్ జీ. జీనత్ ముందడుగు వేశారు.వార్డులో చాలా కాలంగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట మేరకు బోరు ఏర్పాటు చేయించారు.ఈ కార్యక్రమానికి సహకారంగా ఎంఐఎం పార్టీ రాయదుర్గం పట్టణ అధ్యక్షుడు బ్రెడ్ సర్మాస్ వలి తన సొంత నిధులతో బోరు తవ్వించేందుకు ముందుకు వచ్చారు. బోరు తవ్వకాల్లో సమృద్ధిగా నీరు లభించడంతో 31వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నీరు పడిన అనంతరం స్థానిక హిందూ సోదరులు హిందూ సంప్రదాయం ప్రకారం గంగపూజ నిర్వహించి ప్రత్యేక హారతి ఇచ్చారు.ఈసందర్భంగా కులమతాలకు అతీతంగా ప్రజలఅవసరాలకు ప్రాధాన్యతనిస్తూసేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన కౌన్సిలర్ జీ. జీనత్‌తో పాటు, సొంత నిధులతో బోరు ఏర్పాటుచేసిన పట్టణఅధ్యక్షుడు బ్రెడ్ సర్మాస్ వలి, వారి కుటుంబ సభ్యుల సేవాభావాన్ని వార్డు ప్రజలు అభినందించారు. మతాలకు అతీతంగా ప్రజాసేవే లక్ష్యంగాసాగినఈ కార్యక్రమం ఐక్యతకు, సామాజికసౌభ్రాతృత్వానికి నిదర్శనంగా నిలిచింది.



అమరాపురం జడ్పీటీసీ శివరుద్రప్పకు ఘన సన్మానం

– ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీల చేతులు మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకున్న జడ్పీటీసీలు





మడకశిర, నవంబర్ 09,మనంన్యూస్: అమరాపురం మండలం టిడిపి జడ్పీటీసీగా గెలుపొందిన వలస ఎల్. శివరుద్రప్పను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు కలసి శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మడకశిర నియోజక వర్గంలోని మడకశిర, గుడిబండ, రొళ్ల, అగళి, అమరాపురం మండలాల్లో జడ్పీటీసీ లుగా గెలుపొందిన జడ్పీటీసీలు గుండుమల చంద్రప్ప, కెఎన్ పల్లి సురేష్,శ్రావణి, ప్రమీళ, ఎల్. శివరుద్రప్పలు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ల చేతులమీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా 5మంది జడ్పీటీసీలు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలను మర్యాదపూర్వకంగా కలసి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. విజయం సాధించిన జడ్పీటీసీ లు మాట్లాడుతూ కార్యకర్తల శ్రమనే వెన్నెముకగా నిలిచి ఈ ఎన్నికల్లోగెలుపుసాధించామన్నారు.ఈ సందర్భంగా వారు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ఓటరు దేవుళ్ళకు జడ్పీటీసీలు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ విజయం కేవలం అభ్యర్థులది మాత్రమే కాదని, ఎన్నికల ప్రచారంలో నిరంతరం శ్రమించిన ప్రతి ఒక్క కూటమి కార్యకర్త నాయకులదే నన్నారు. కార్యకర్తలే మన పార్టీకి వెన్నెముఖనన్నారు.మన సత్తా ఏంటో ఈ ఎన్నికల ఫలితాల ద్వారా నిరూపించామని వారు పార్టీ శ్రేణుల సేవలను కొనియాడారు.గెలుపునకు అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్క కూటమి కుటుంబ సభ్యునికి, నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా వారు శిరస్సు వంచి కృతజ్ఞత నమస్కారాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండలకన్వీనర్లు,సింగల్ విండో అధ్యక్షులు, నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీ, ఎంపీటీసీ ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.







అమరాపురం టిడిపి కార్యాలయంలో సంబరాలు



– జడ్పీటీసీ శివరుద్రప్పకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు

అమరాపురం, నవంబర్ 09,మనంన్యూస్: మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం టిడిపి శ్రేణులు విజయోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఘన విజయం సాధించిన జడ్పీటీసీ ఎల్. శివరుద్రప్పకు టిడిపి శ్రేణులు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ ఇ. కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు ఎన్ గణేష్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరాపురం మండలంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై టిడిపిని ఆదరించి జడ్పీటీసీ శివరుద్రప్పతో పాటు, 10మంది ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించారన్నారు. జడ్పీటీసీ శివరుద్రప్ప మాట్లాడుతూ తనతో పాటు ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించిన ఓటరు దేవుళ్ళకు, కూటమి టిడిపి, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అన్ని వర్గాల ప్రజలకు పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఎంతగానో నమ్మక విశ్వాసంతో జడ్పీటీసీ పట్టం కట్టిన మండల ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిల ప్రత్యేక కృషితో మండలంను అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు బాధ్యతగా కృషి చరస్తానని జడ్పీటీసీ శివరుద్రప్ప భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విశ్వేశ్వర, టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు పిఎస్ మారుతి ప్రసాద్ తదితరులు ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



అంకితభావంతో సేవ చేయాలి

■ ఎమ్మెల్యే సునీతమ్మ కృషి విజయానికి సోపానాలు ■ గెలుపొందిన జడ్పిటిసి ఎంపిటిసి లకు అభినందనలు ■ మండల కన్వీనర్ శ్రీనివాసులు

ఆత్మకూరు నవంబర్ 9 మనం న్యూస్ : ప్రజలఅవకాశమిచ్చారుఅంకితభావంతో ప్రజాసేవ చేయాలని స్థానిక ఎన్నికలలో గెలుపొందిన ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో కన్వీనర్ శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడారు ముందుగా గెలుపొందిన టిడిపి జడ్పిటిసి ఎంపిటిసి లకు శుభాకాంక్షలు తెలిపారు టిడిపి విజయానికి కృషిచేసిననాయకులుకార్యకర్తలు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్రాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మండల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన తీరు స్థానిక ఎన్నికలలో విజయానికి బాటలుగా మారాయన్నారు మండలంలో 11 ఎంపీటీసీలు ఉండగా ప్రజల ఆశీర్వాదంతో నాలుగు ఏకగ్రీవాలు ఐదు స్థానాలు ఎన్నికలలో గెలుపొందడం జరిగిందన్నారు ఎమ్మెల్యే సునీతమ్మను ఆదర్శంగా తీసుకొని గెలుపొందిన వారు గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలని అన్నారు ప్రజాఅవసరాలను గుర్తించి గ్రామాలలో త్రాగునీరు పారిశుద్ధ్యం తదితర సమస్యల పరిష్కారం చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందించాలని పేర్కొన్నారు టిడిపి పార్టీ పై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టి గ్రామాలని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయాలని తెలిపారు



పరిటాల శ్రీరామ్ దంపతులకు పట్టు వస్త్రంతో స్వామివారి నమూనాల బహూకరణ

– కుటుంబ సభ్యులతో కలిసి వెంకటాపురం చేరుకున్న ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పరిసే సుధాకర్

– పరిటాల రవి ఘాట్‌ను సందర్శించి నివాళులు



ధర్మవరం(రామగిరి) నవంబర్ 9 మనంన్యూస్ : ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పరిసే సుధాకర్ కుటుంబ సభ్యులతో కలిసి రామగిరి మండలం వెంకటా పురం గ్రామంలోజడ్పీటీసీగా ఎన్నికైన పరిటాలశ్రీరామ్ దంపతులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టు వస్త్రంతో ప్రత్యేకంగా నేసిన శ్రీవేంకటేశ్వర స్వామివారి నమూనాలనువారికిఅందజేశారు.ఈ సందర్భంగా పరిటాలశ్రీరామ్ దంపతులకు శుభాకాంక్షలుతెలియజేశారు. అనంతరం పరిసే సుధాకర్ కుటుంబ సభ్యులతో కలిసి పరిటాల రవీంద్ర ఘాట్‌ను సందర్శించారు. అక్కడ పరిటాల రవి సమాధి వద్ద పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు వడ్డే రామలింగారెడ్డికి నేతల నివాళి



ధర్మవరం(తాడిమర్రి),నవంబర్ 9 మనంన్యూస్ : ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వడ్డే రామలింగారెడ్డి అకస్మాత్తుగా మృతి చెందారు. మరణవార్త తెలిసి పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం కేతిరెడ్డి, మాజీ మంత్రి అనంత వెంకటరామిరెడ్డి కునుకుంట్ల గ్రామానికి చేరుకుని ఆయన పార్థివదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వడ్డే రామలింగారెడ్డి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.



సోమందేపల్లి జడ్పీటీసీ జయంతి సిద్ధలింగప్పకు ఘన సన్మానం

సోమందపల్లి నవంబర్ 9 మనంన్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల జడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన జయంతి సిద్ధలింగప్ప గెలుపొందిన సందర్భంగా బ్రాహ్మ సముద్రం గ్రామములో సోమందపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సర్పంచ్ అభ్యర్థి సీసీ నీసీ హరిదాస్ వారి స్వగృహంలో మర్యాద పూర్వకముగా కలసిశాలువ పుష్పగుచ్చలతోఘనంగాసన్మానంచేశారు సోమందేపల్లి మండల ఎంపిటిసిలు డి.ఆర్.సోమశేఖర్,సాయి లీలాసతీష్‌కుమార్,వనజాక్షి అమరప్ప, జనసేననాయకులు రంగేపల్లినాగరాజు, ప్రభాకర్,మద్దిలేటి,రమేష్ యాదవ్, రంగాన గోపాల్,మహేంద్ర,గోపాల్ యాదవ్,ఉప్పర శంకర,శంకరప్ప, బాలు, ఐటీడీపి నాగరాజు, మైలార,అది,మన్సూర్,ధను,రాజు, ప్రతాప్,ఓబులేసు, ఈశ్వర,నారాయణస్వామి, నటరాజుచారి,అశోక్,రామాంజి, గంగాధర్, రామకృష్ణ,సజ్జరాయప్ప, మూర్తి,ఉత్తప్ప,ప్రకద్దీన్ కూటమి నాయకులు పాల్గొన్నారు..





శివలింగం అంటే ఏమిటి?

▪ శివలింగం ఎక్కడ నుండి వచ్చింది? ▪ ఓంకారం ఎలా ఉద్భవించింది? ▪ పాఠకుల కోసం "మనం" ప్రత్యేక కథనం

మడకశిర, నవంబర్ 09,మనంన్యూస్:
.ఆకాశమేలింగం. భూమి దాని పీఠం. అది సమస్త దేవతలకు నిలయం. ఇందే అంతా లయం చెందుతుంది. అంద్నక దీనిని లింగం అని అన్నారు. 'లిం' అంటే మన కంటికి కనిపించకుండా లీనమై ఉన్నదానిని, 'గం' అంటే ఒక గుర్తు రూపంలో తెలియజేస్తుంటుంది. అంద్నక అది లింగమైంది. ఈ సృష్టి సమస్తం శివమయం. ఈ సమస్తం ఆయనచే సృష్టించబడింది. సృష్టికి పూర్వం ఈ సమస్త విశ్వమంతా నీటితో నిండి నిభిద్నకృతమై అంతులేని మహాసముద్రం వలె ఉండేది. ఆ మహాజలం నుంచి ఓ మహా తేజస్సు ఉత్పన్నమైంది. ఆ తేజఃపుంజమే క్రమంగా ఒక రూపాన్ని సంతరించుకుంది. ఆ తేజోమయ రూపమే పరబ్రహ్మం. ఆయనే లింగరూపాన్ని ధరించిన శివుడు.సామాన్యం గా లింగశబ్దానికి చిహ్నంలేక లక్షనం లనే అర్థాలు న్నాయి. ప్రకృతి, వికృతులు రెండూ లింగమనే సౌంఖ్యద ర్శనం చెప్పింది. విగ్రహాన్ని మూర్తి అని అంటారు. మూర్తి ధ్యానా న్నిబట్టి ఆకారాలు ఉంటాయి. కానీ, లింగములో ఆకారంగానీ, రూపంగానీ, చెప్పవీలుబడదు. అదొక చిహ్నం మిత్రమే. లయనా ల్లింగముచ్యతే అని అన్నారు. అంటే, లయం ప్రళయంగావడం వల్ల లింగమని చెప్పబడుతోంది. ప్రళయాగ్నిలో సర్వమూ భస్మమై శివలింగంలో చేరుతుంది. లింగార్చనతో సర్వదేవతల పూజ జరుగునని లింగపురాణం చెబుతుంది.స్వామి సర్వవ్యాపి కనుక ఆయనకు ఆకారం ఉండదు. తాను ఇత రులకు దర్శనమివ్వాలనుకున్నప్పుడు అంబతో కలిసి (సాంబ) దర్శనమిస్తుంటాడు. ఆ స్వామి రూపంలేని స్థితి నుంచి సాంబ మూర్తిగా దర్శనమివ్వడానికి మధ్యలో మరొక రూపం ఉంది. దానినే అరూపమని అంటారు.అదే శివలింగం.శివలింగాలు ఐదు రకాలుగా మనకు గోచరిస్తుంటాయి. తనంతట తానుగా అవతరిచినది స్వయంభూలింగం. ధ్యానపూర్వకమైనది బిందు లింగం. మంత్రపూర్వకమైనది ప్రతిష్ఠాలింగం. నాలుగవది చర లింగం. ఐదవది శివుని విగ్రహమైన గురులింగం. ఈ పవిత్రభార తావనిలో కొన్నివేల శివలింగాలను దర్శించుకోవచ్చు. మరికొన్ని గ్రంథాలు శివలింగం యొక్క రంగు, ఆకారం, కొలతలననుసరించి శివలింగాలను నాలుగు విధాలుగా పేర్కొన్నాయ. అవి: ఆధ్యం, సురేధ్యం, అనాధ్యం, సర్వసమం. 1001 ముఖాలతో కనబడే శివలింగం ఆధ్యం. 108 ముఖాలతో కనబడే శివలింగం సురే ధ్యం. ప్రస్తుతం ఉన్నవి, లేనివి అన్ని శివలింగరూపాలను అనా ధ్యం అంటున్నారు. ఒకటి నుంచి ఐదు ముఖాలుగల శివలింగాలు సర్వసమం.ముఖలింగాలను మనం అరుదుగానే చూస్తుంటాం. ఏకముఖలిం గం, ద్విముఖలింగం, త్రిముఖలింగం, చతుర్ముఖలింగం, పంచ ముఖలింగం, షణ్ముఖలింగం అంటూ ముఖలింగాలను చూడ వచ్చు. అయితే ఆరుముఖాలు గల షణ్ముఖలింగాన్ని పూజించే పద్ధతి ప్రస్తుతం లేదు. ఈ ముఖలింగాలను పూజించడం వల్ల ఇహంలో అష్టైశ్వర్యాలు, పరంలో శివసాయుజ్యం లభిస్తుందని పురాణవచనం.స్వామి సర్వవ్యాపి కనుక ఆయనకు ఆకా రం ఉండదు. తాను ఇతరులకు దర్శనమివ్వాలనుకున్నప్పుడు అంబతో కలిసి (సాంబ) దర్శనమిస్తుంటాడు. ఆ స్వామి రూపం లేని స్థితి నుంచి సాంబ మూర్తిగా దర్శనమివ్వడా నికి మధ్యలో మరొక రూపం ఉంది. దానినే అరూపమని అంటారు. అదే శివలింగం. శివలిం గాలు ఐదు రకాలుగా మనకు గోచరిస్తుంటాయి. తనంతట తానుగా అవతరించినది స్వయంభూలింగం. ధ్యానపూర్వకమైనది బిందు లింగం. మంత్రపూర్వకమైనది ప్రతిష్ఠాలింగం. నాలుగవది చర లింగం. ఐదవది శివుని విగ్రహమైన గురులింగం.ముఖలింగాలను మనం అరుదుగానే చూస్తుంటాం. ఏకముఖలిం గం, ద్విముఖలింగం, త్రిముఖలింగం, చతుర్ముఖలింగం, పంచ ముఖలింగం, షణ్ముఖలింగం అంటూ ముఖలింగాలను చూడ వచ్చు. అయితే ఆరుముఖాలు గల షణ్ముఖలింగాన్ని పూజించే పద్ధతి ప్రస్తుతం లేదు. ఈ ముఖలింగాలను పూజించడం వల్ల ఇహంలో అష్టైశ్వర్యాలు, పరంలో శివసాయుజ్యం లభిస్తుందని పురాణవచనం.ఏకముఖ లింగం:ఈ లింగంలో శివుని యొక్క తత్పురుష రూపాన్ని దర్శించుకుం టాం. తూర్పుముఖంగా ఉండే ఏకముఖలింగం ఎరుపురంగులో పరమ శాంతంగా గోచరిస్తుంటుంది. సాధారణంగా ఈ లింగాలు శివ ఆలయాలలో నటైరుతిదిక్కులో ఉంటాయి. పదోన్నతి, అష్టైశ్వర్యాలను కోరుకునే భక్తులు, ఈ తత్పురుష లింగపూజలను గర్భాలయంలో ప్రతిష్ఠించుకుని పూజించే పద్ధతి లేదు. అలాగే ఈ ఏకముఖ లింగాలకు ఏక ముఖ రుద్రాక్షలతో 11-121 సంఖ్యలో మాలలను తయారుచేసి, లింగమూర్తికి అలంకరించి బిల్వదళాలతో పూజిస్తే మానసికశాంతి.ద్విముఖలింగం:శివలింగానికి తూర్పు- పడమరలలో ముఖాలు కలిగి ఉండటం ద్విముఖలింగ లక్షణం. తూర్పుముఖం తుత్పురుష, పడమటి ముఖం సద్యోజాతం. వీరశైవులు ఈ లింగాన్ని పూజిస్తుంటారు. ద్విముఖలింగ సన్నిధికి తూర్పు పడమర దిక్కులలో ద్వారాలను ఏర్పర్రచాలన్నది నియమం. ఈ లింగాన్ని ద్విముఖ రుద్రాక్షలతో పూజించాలి. ఈ లింగాలను ఆలయాలలో చూడలేము.త్రిముఖ లింగం:ఈ శివలింగం తూర్పు, ఉత్తర, దక్షిణముఖాలను కలిగి ఉంటుంది. తూర్పున ఉన్న తత్పురుష ముఖం చిరునగవుతో, దక్షిణవటైపుగానున్న అఘోరముఖం కోపంతో, ఉత్తరం వటైపునున్న వామదేవముఖం మందహాసంతో గోచరిస్తుంటాయి. ఈ త్రిముఖలింగం సృష్టి, స్థితి, లయకారకులటైన త్రిమూర్తులను సూచిస్తోందని కొందరి భావన, మంత్రార్చనతో, త్రిముఖ రుద్రాక్షమాలను స్వామికి సమర్పించుకుని, మూడు దళాల బిల్వ పత్రాలతో అర్చిస్తే సకల సంపదలు సమకూరుతాయి.చతుర్ముఖ లింగం:నాలుగు ముఖాల ఈ లింగానికి తూర్పున తత్పురుషం, పడమట సద్యోజాతం, ఉత్తరాన వామదేవం, దక్షిణాన అఘోర ముఖాలున్నాయి. ఈ నాలుగుముఖాలను నాలుగు వేదమంత్రాలతో పూజిస్తుంటారు. ఈ లింగాన్ని చతుర్ముఖ రుద్రాక్షలతో అలంకరించి బిల్వపత్ర పూజ చేస్తే, అలా పూజించిన వారి మేధస్సు పెరుగుతుందనేది ఐతిహ్యం.పంచముఖలింగం:ఈ పంచముఖ లింగాలు చాలా అరుదుగా కనిపిస్తుం టాయి. నాలుగు దిక్కులలో నాలుగు ముఖాలతో, తూర్పువటై పున ఐదవముఖంతో స్వామి దర్శనమిస్తుంటాడు. ప్రస్తుతం నిర్మిస్తున్న శివాలయాలలో చాలా మంది పంచముఖ శివ లింగాలను ప్రతిష్ఠించుకుంటున్నారు. పంచముఖ రుద్రాక్ష మాలను స్వామికి అలంకరించి, పంచగవ్యంతో అభిషేకిం చి, బిల్వ పత్రాలతో అర్చించి, ఐదు విధాలటైన ఉపచారాలను చేసి, పంచ నటైవేద్యాలను నివేధించాలి. ఈ ఐదు ముఖాల నుంచి ఆగమాలు వెలువడినందువల్ల దీనిని 'శివాగమ లింగం' అని కూడా పిలుస్తారు.పంచముఖ లింగాలు చాలా అరుదుగా కనిపిస్తుంటాయి. నాలుగు దిక్కుల లో నాలుగు ముఖాలతో, తూర్పువటై పున ఐదవ ముఖంతో స్వామి దర్శనమిస్తుంటాడు. ప్రస్తు తం నిర్మిస్తున్న శివాలయాలలో చాలా మంది పంచముఖ శివ లింగాలను ప్రతిష్ఠించుకుంటు న్నారు. పంచముఖ రుద్రాక్ష మాలను స్వామికి అలంకరించి, పంచగవ్యంతో అభిషేకిం చి, బిల్వ పత్రాలతో అర్చించి, ఐదు విధాలటైన ఉపచారాల ను చేసి, పంచ నటైవేద్యాలను నివేధించాలి.షణ్ముఖ లింగం:ఈ లింగంలో నాలుగు ముఖాలు నాలుగు దిక్కులను చూస్తుండగా, ఐదవ ముఖం ఆకాశాన్నీ, ఆరవముఖం పాతా ళాన్ని చూస్తుంటాయి. ఈ ఆరు ముఖాల నుంచి వెలువడిన తేజఃపుంజాలతో శివుడు సుబ్రహ్మణ్య స్వామిని సృజించా డని పురాణకథనం. అలాగే పాలసముద్రాన్ని మధించినప్పు డు వెలువడిన హాలాహలాన్ని శివపరమాత్మ అథోముఖంతో స్వీకరించాడట అయితే ప్రస్తుతం ఎక్కడా మనం షణ్ముఖలిం గాన్ని దర్శించుకోలేము.ఇక, ఎవరెవరు ఏయే లింగాన్ని పూజిస్తే ఫలితం ఉంటుం దున్న విషయాన్ని కూడా మన పురాణాలు పేర్కొన్నాయి. బ్రహ్మవేత్తలు రసలింగాన్ని, క్షత్రియులు బాణలింగాన్ని, వ్యాపారస్తులు స్వర్ణలింగాన్ని, ఇతరులు శిలా లింగాన్ని పూజించాలి. వితంతువులు స్ఫటికలింగాన్ని లేక రసలిం గాన్ని అర్చిస్తే మంచిది. ఈ స్ఫటికలింగాన్ని అందరూ పూజించవచ్చు. ఏ లింగాన్ని పూజించడం వల్ల ఫలితమన్న విషయాన్ని లింగపురాణం వివరించింది.గంధలింగం: రెండు భాగాలు కస్తూరి, నాలుగు భాగాలు గంధం, మూడు భాగాలు కుంకుమను కలిపి ఈ లింగాన్ని తయారు చేస్తారు. దీనిని పూజిస్తే శివసాయుజ్యం లభిస్తుంది.పుష్పలింగం: నానావిధ సుగంధ పుష్పాలతో దీనిని నిర్మిస్తారు. దీనిని పూజిస్తే రాజ్యాధిపత్యం కలుగుతుంది. గోమయలింగం: కపిలగోవు పేడతో ఈ లింగాన్ని తయారుచేస్తారు. దీనిని పూజిస్తే ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుంది. భూమిపటై పడి మట్టి కలసిన పేడ పనికిరాదు.రజోమయలింగం: పుప్పాడితో నిర్మించిన ఈ లింగాన్ని పూజించడం వల్ల విద్యాధరత్వం సిద్ధిస్తుంది. శివసాయుజ్యాన్ని పొందగలం.ధాన్యలింగం: యవుల, గోధుమలు, వరిబియ్యపు పిండితో ఈ లింగాన్ని నిర్మిస్తారు. దీనిని పూజించడం వల్ల సంపదల వృద్ధి, సంతానం





కలుగుతుంది.తిలపిష్టోత్థలింగం: నూగుపిండితో చేసిన ఈ లింగాన్ని పూజిస్తే ఇష్టసిద్ధి కలుగుతుంది.లవణజలింగం: హరిదళం, త్రికటుకం, ఉప్పు కలిపి చేసిన ఈ లింగాన్ని పూజిస్తే వశీకరణ శక్తి.తుషోత్థలింగం: మారణక్రియకు పూజిస్తారు.భస్మమయలింగం: భస్మంతో తయారు చేస్తారు. సర్వ సిద్ధులను కలుగుజేస్తుంది.శర్కరామయలిం సుఖప్రదం.సద్యోత్థలింగం: ప్రీతిని కలిగిస్తుంది.వంశాకురమయలింగం: వంశవృద్ధిని కలిగిస్తుంది. దీనిని వెదురు మొలకలతో తయారు చేస్తారు.కేశాస్థిలింగం: వెంట్రుకలు, ఎముకలతో తయారు చేస్తారు. ఇది శత్రునాశనం చేస్తుంది.పిష్టమయలింగం: ఇది పిండితో తయారు చేయబడుతుంది. ఇది విద్యలను ప్రసాదిస్తుంది.దధిదుగ్ధలింగం: కీర్తిప్రతిష్టలను కలిగిస్తుంది.ఫలోత్థలింగం: ఫలప్రదమైనది.ధాత్రిఫలజాతలింగం: ముక్తిప్రదం.నవనీతలింగం: వెన్నతో చేసిన ఈ లింగాన్ని పూజిస్తే కీర్తి సౌభాగ్యాలు కలుగుతాయి. దుర్వాకాండజలింగం: గరికతో తయారు చేసిన ఈ లింగం అపమృత్యుభయాన్ని తొలగిస్తుంది.కర్పూరజ లింగం: ముక్తిప్రదమైనది.ముక్తాలింగం: ముత్యంతో తయారుచేయబడిన లింగం ఇష్టసిద్ధిని కలిగిస్తుంది.సువర్ణనిర్మిత లింగం: బంగారంతో చేసిన ఈ లింగం ముక్తిని కలిగిస్తుంది.రజత లింగం: సంపదలను కలిగిస్తుంది.ఇత్తడి-కంచులింగం: ముక్తిని ప్రసాదిస్తుంది.ఇనుము-సీసపులింగం: శత్రునాశనం చేస్తుంది.అష్టధాతులింగం: చర్మరోగాలను నివారిస్తుంది. సర్వసిద్ధిప్రదం. వటైధూర్యలింగం: శత్రునాశనం. దృష్టిదోషహరం. స్ఫటికలింగం: సర్వసిద్ధికరం, అనుకున్న కార్యాలను సఫలీకృతం చేస్తుంది.సితాఖండలింగం: పటికబెల్లంతో తయారు చేసింది. ఆరోగ్యసిద్ధి కలుగుతుంది.ఇక శివలింగాలు లక్షణ శాస్త్ర గ్రంథాన్ని అనుసరించి రెండు విధాలుగా ఉన్నాయి.శు ద్ధలింగమూర్తులు లింగోద్భవమూర్తులుశుద్ధలింగాలు స్థావర లింగాలు, జంజాతస్యహి దృవోమృత్యుహ. పుట్టినవాడు దేవుడైనా గిట్టక తప్పదు. ఆత్మకు పుట్టుకలేదు. ఆత్మజ్ఞానముకలవారికి పుట్టుకేలేదు.



పుట్టుకేలేనివానికి మరణమెక్కడిది?భావము బ్రహ్మము యద్భావం తద్భవతి.

సమాచార సేకరణ:
కె. సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు, తమ్మడేపల్లి అమరాపురం మండలం.

56 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి మల్లెం అక్కులప్ప ఘన విజయం

– గెలుపునకు సహకరించిన, మద్దిరెడ్డి నరేందర్ రెడ్డికి, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు

పూలకుంట, నవంబర్ 9 మనం న్యూస్ :
అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామ ఎంపీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెం అక్కులప్ప ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి మొండం గోవిందుపై 56 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ విజయంతో పూలకుంట గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా మల్లెం అక్కులప్ప మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి విలువైన ఓట్లు వేసి గెలిపించిన పూలకుంట గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన గ్రామ పెద్దలకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అందించిన సహకారం, ప్రోత్సాహం మరువలేనిదని పేర్కొంటూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి నరేంద్ర రెడ్డికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పూలకుంట గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మల్లెం అక్కులప్ప తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని పేర్కొన్నారు.



నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కండి

అనంతపురం ఎంపి అంబిక



అనంతపురం నవంబర్ 9 మనంన్యూస్ : స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన 50వ డివిజన్ కార్పొరేటర్ ఎన్. శ్రీలక్ష్మి, 6వ డివిజన్ కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి , శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం దోసలేడు గ్రామం ఎంపీటీసీ తలారి లక్ష్మిదేవి తదితరులు సోమవారం ఎంపీ కార్యాలయంలో ఎంపీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ వారిని అభినందిస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించాడు.



జర్నలిస్టులకు టపాసులు అందజేసిన బీజేపీ మండల అధ్యక్షుడు ఎం నరసింహామూర్తి



లేపాక్షి,నవంబర్ 09, మనంన్యూస్: ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజలకు మరియు అధికార యంత్రాంగానికి మధ్య వారధిగా నిలుస్తున్న పాత్రికేయుల సేవలను గుర్తిస్తూ లేపాక్షి మండల బీజేపీ అధ్యక్షుడు ఎం. నరసింహమూర్తి ప్రత్యేకంగా దీపావళి వేడుకలను నిర్వహించారు. దీపావళిపండుగను పురస్కరించుకొనిలేపాక్షిమండలానికిచెందిన పాత్రికేయులకు టపాసులు,స్వీట్ బాక్సులనుఅందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజాసమస్యలను అధికారులదృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయుల కృషిఅభినందనీయమని అన్నారు.జర్నలిస్టుల సేవలనుగుర్తించిపండుగ సందర్భంగా ఆత్మీయంగాకానుకలు అందించడం పట్ల పాత్రికేయులుహర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్జర్నలిస్టులుఆనందప్ప, ఒట్టన్న, హనుమంతరెడ్డి, ప్రకాష్,నటేష్, నవీన్కుమార్రెడ్డి,శ్రీకాంత్,అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.

పల్లెపోరుకు అధికారుల సన్నద్ధం.. ఎన్నికల శిక్షణకు శ్రీకారం!

సాధారణ ఎన్నికలు–2026 నిర్వహణలో భాగంగా ఆదివారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ల శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ గోవిందరాజులు శిక్షణ అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి ఎన్నికల విధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు డివిజన్ల వారీగా తమ పరిధిలోని మండలాలకు వెళ్లి మొదటి, రెండో దశ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓలు), ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు), రూట్ అధికారులకు శిక్షణతరగతులు నిర్వహించాలనిఆదేశించారు.ఎన్నికలనిర్వహణకు సంబంధించిన వివిధాలు, అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలు, అనుసరించాల్సిన జాగ్రత్తలు, సాంకేతిక అంశాలపై శిక్షకులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఎదురయ్యే పరిస్థితులనుఎలా ఎదుర్కోవాలి,నిబంధనలను ఏ విధంగా అమలు చేయాలనే అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటరత్నం, డీడబ్ల్యూఎంఏ పీడీ విజయప్రసాద్‌తో పాటు వివిధ మండలాలకు ఎంపికైన శిక్షకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

నియోజకవర్గ స్థాయికి యర్రగుంట విద్యార్థుల ఎంపిక

రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు



కణేకల్, నవంబరు 9 మనంన్యూస్ : మండల స్థాయిలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో మండలం లోని యర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, ప్రశ్నోత్తర పోటీల్లో పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని హేమలత, ఎనిమిదో తరగతి విద్యార్థిని వేదితాబాయి ప్రతిభ కనబరిచి తదుపరి స్థాయికి అర్హత సాధించారు.ఈ సందర్భంగా గుత్తి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి లక్ష్మణ్, కణేకల్ మండల విద్యాశాఖాధికారి భవానీశంకర్, ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, యర్రగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. అలాగే విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయురాలు షానుజాను ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత స్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

పెనుకొండ జడ్పీటీసీ యశోద కేశవయ్యకు ఘన సన్మానం

– స్వగృహంలో శాలువాలు, పూలమాలలతో సత్కరించిన దుద్దేబండ టీడీపీ నాయకులు



పెనుకొండ నవంబర్ 9 మనంన్యూస్ : పెనుకొండ జడ్పీటీసీగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన యశోద కేశవయ్యను వెంకటగిరిపాళ్యంలోని తన స్వగృహంలో దుద్దేబండ గ్రామ పంచాయతీ టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఇస్లాపురం మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు జి. లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు యశోద కేశవయ్యకు శాలువా కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేష్, ముత్యాలప్ప,నాగరాజు, రామచంద్ర, మారుతి, విశ్వనాథ్, ఆది,నాగరాజు,శివ,అశ్వర్థ నారాయణ, జనార్ధన్, ముత్యాలప్ప, ముజాఫర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సర్వే సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించండి

– రీసర్వేపై జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 09 మనంన్యూస్ : జిల్లాలో రీ సర్వేకు సంబంధించి కొనసాగుతున్న సమస్యలు మీద జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలోఆర్డీవోలు, తహసీల్దార్లు, ఏడీ సర్వే, ఎస్‌డీసీ, కేఆర్‌ఆర్‌సీ అధికారులు, సంబంధిత సెక్షన్ అధికారులతో రీ సర్వే పురోగతి, భూ రికార్డుల్లో ఉన్న లోపాలు,పరిష్కరించాల్సిన పెండింగ్‌సమస్యలపై జాయింట్‌కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా రీ సర్వేకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,సంబంధితశాఖల అధికారులుసమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. భూ రికార్డులఖచ్చితత్వాన్ని నిర్ధారిస్తూ, రీసర్వేప్రక్రియనునిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంపై హర్షం

స్థానాలను కైవసం చేసుకోవడం హర్షనీయమని టిడిపి జిల్లా అధ్యక్షులు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు అన్నారు.ఈ ఫలితాలు కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు వ్యక్తం చేసిన మద్దతుకు నిదర్శనంగా నిలుస్తున్నాయని పేర్కొంటున్నాను. ఈ విజయానికి కృషి చేసిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు, కూటమి పార్టీల నేతలు, వివిధ స్థాయిల్లో పనిచేసిన కార్యకర్తలు, పార్టీ శ్రేణులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను.

అక్షరాల్లో సంస్కృతి.. ఇక్బాల్ సాహిత్యానికి విద్యార్థుల నీరాజనం

- ఉర్దూ భాషా వైభవాన్ని చాటిన ప్రపంచ ఉర్దూ దినోత్సవ వేడుకలు.. దేశభక్తి గీతాలతో మార్మోగిన పాఠశాల
- భాషా సాహిత్యాభివృద్ధికి విశేష కృషి.. ఉర్దూ ఉపాధ్యాయుడు కె. ఫైరోజ్ అహ్మద్‌కు ఘన సన్మానం



గోరంట్ల, నవంబర్ 9, మనంన్యూస్ : భాష అనేది కేవలం భావాలను వ్యక్తపరిచే సాధనం మాత్రమే కాదు.. అది ఒక జాతి సంస్కృతికి, సంప్రదాయానికి, సాహిత్య వైభవానికి ప్రతిబింబం. అలాంటి ఉర్దూ భాషా మాధుర్యాన్ని, సాహిత్య గొప్పతనాన్ని భావితరాలకు పరిచయం చేస్తూ గోరంట్లలో ప్రపంచ ఉర్దూ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రముఖ కవి, తత్వవేత్త డాక్టర్ అల్లామా మహమ్మద్ ఇక్బాల్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని జె.పి.హెచ్.ఎస్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషతో పాటు ఉర్దూ భాషా సంస్కృతి, సాహిత్య సంపదను కూడా అధ్యయనం చేయాలని సూచించారు. భాషా పరిజ్ఞానం వ్యక్తిత్వ వికాసానికి, సంస్కారానికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయుడు కె. ఫైరోజ్ అహ్మద్ పర్యవేక్షణలో విద్యార్థులు అల్లామా మహమ్మద్ ఇక్బాల్ జీవిత విశేషాలు, ఆయన సాహిత్య సేవలు, ఉర్దూ భాషాభివృద్ధికి చేసిన కృషిని వివరిస్తూ ప్రసంగించారు. ఇక్బాల్ రచించిన ప్రసిద్ధ దేశభక్తి గీతం 'సారే జహాసే అచ్ఛా హిందుస్తాన్ హమారా' ప్రస్తావనతో విద్యార్థుల్లో దేశభక్తి భావాలను చాటారు. ఉర్దూ భాష గంగా–జమునా సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు.అనంతరం పాఠశాలలో ఉర్దూ భాషాభివృద్ధికి, విద్యార్థుల్లో సాహిత్య అభిరుచిని పెంపొందించేందుకు విశేషంగా కృషి చేస్తున్న ఉర్దూ ఉపాధ్యాయుడు కె. ఫైరోజ్ అహ్మద్‌ను ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, తోటి ఉపాధ్యాయులుశాలువా కప్పి జ్ఞాపికఅందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఇలియాజ్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉపాధ్యాయులు చూపే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు ఆరిఫ్ అలీ, మసీవుల్లా, సయ్యద్ బాషా, అల్లా బకాష్, ప్రతిభ, రుబీనా, సుగుణ తదితరులు పాల్గొన్నారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు



ఎన్నికల నిర్వహణలో ఉద్యోగుల సమష్టి కృషి అభినందనీయం

- రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకూ అదే స్ఫూర్తితో సిద్ధం కావాలి
- ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బందికి కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అభినందనలు



పుట్టపర్తి, నవంబర్ 9మనంన్యూస్: ప్రజా స్వామ్య ఎన్నికల నిర్వహణలో అధికార యం త్రాంగం, ఉద్యోగుల సమన్వయం కీలకమని నిరూపిస్తూ శ్రీ సత్యసాయి జిల్లాలో ఇటీవల నిర్వహించిన మునిసిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో ఉద్యోగులు చూపిన అంకితభావం అభినందనీ యమని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సేవలను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించి ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల ముగిసిన ఎన్నికల అనుభవాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ఈ నెలలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నిక లకు కూడా ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సూచిం చారు. రాబోయే ఎన్ని కల్లోనూ సమన్వయం, క్రమశిక్షణ, బాధ్య తాయుతమైన పనితీరుతో విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియను విజయ వంతం చేయాలని ఉద్యోగులకు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఒక ఎన్నికల బాధ్యత విజయవంతంగా ముగిసిందంటే మరో బాధ్యతకు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైనట్లేనని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ గ్రామపంచాయతీ ఎన్నికలను కూడా సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

శ్రీరామ్ రెడ్డి తాగునీరు వృధా

- రైల్వే బ్రిడ్జి పై పైప్ లీక్ నిత్యం వరదల పారుతున్న నీరు... బ్రిడ్జ్ కు బీటలు ప్రమాదం
మారుమతులు చేయాలని ప్రయాణికులు దొడగట్ట గ్రామస్తులు ఆవేదన

కళ్యాణదుర్గం 09 నవంబర్ మనం న్యూస్ : మున్సిపాలిటీ లో త్రాగడానికి నీరు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఒక ప్రక్క సత్యసాయి శ్రీరామ్ రెడ్డి నీరు వచ్చేదే అంతంత మాత్రం కార్మికుల నిర్లక్ష్య వల్ల సమయానికి నీరు వచ్చిన పైప్ లైన్ లీక్ వల్ల వేగంగా రాలేవు అని దొడగట్ట గ్రామస్తులు ఆవేదనతో తెలిపారు. జ్ఞాన భారతి పాఠశాల రైల్వే బ్రిడ్జి పై త్రాగునీరు పైప్ లైన్ వద్ద నీరు వృధాగా ఏరులై పారుతుంది. అనేకసార్లు తెలిపిన మారుమతులు చేయలేదు. కోట్లు పెట్టి కట్టిన బ్రిడ్జ్ భవిష్యత్తులో బీటలు పడే అవకాశం ఉంది. అందుచేత పైప్ లైన్ కు మరమ్మతులు చేసి నీరు వృధా కాకుండా చేయాలని తెలిపారు.



తొలి జడ్పీ పీఠం.. ఎవరికి దక్కేను..?.. చిలకమా..! పరిటాల శ్రీరామా...?

- ఒక్క కుర్చీ.. ఇద్దరు కీలక నేతలు.. కూటమి పెద్దలదే తుది మాట!
-చిలకం వర్సెస్ పరిటాల శ్రీరామ్.. తొలి ఛైర్మన్ ఎవరన్నదానిపై ఉత్కంఠ
-రాష్ట్రస్థాయి పదవుల సర్దుబాట్లే కీలకం.. జిల్లా రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలు





పుట్టపర్తి నవంబర్ 9 మనం న్యూస్: పదవి ఒక్కటి.. ఆశావహులు ఇద్దరు! రాజకీయంగా కీలకమైన శ్రీ సత్యసాయి జిల్లా తొలి జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆ పీఠాన్ని అధిరోహించేది ఎవరన్న ప్రశ్న జిల్లా రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు తెరలేపుతోంది. జనసేన పార్టీకి చెందిన చిలకం మధుసూదన్ రెడ్డి పేరు ఒకవైపు.. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ పేరు మరోవైపు వినిపిస్తుండటంతో రాజకీయ సమీకరణాలు రసవత్తరంగా మారుతున్నాయి. జిల్లా ఆవిర్భావం తర్వాత తొలి జడ్పీ ఛైర్మన్ ఎంపిక కావడం, ఈ పదవికి రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యత ఉండటంతో కూటమి నేతల మధ్య జరిగే కసరత్తుపై అందరి దృష్టి నెలకొంది. జడ్పీటీసీ ఎన్నికల్లో సాధించిన విజయాలు, పార్టీల బలాబలాలు, సామాజిక సమీకరణాలు, కూటమి మధ్య కుదిరే పదవుల సర్దుబాట్లు.. ఇలా అనేక అంశాలు ఈ పీఠం ఎంపికలో కీలకం కానున్నాయి.

చిలకం పేరు ముందు వరుసలో ఉందా?

జనసేన పార్టీలో కీలక నేతగా గుర్తింపు పొందిన చిలకం మధుసూదన్ రెడ్డి పేరు జడ్పీ ఛైర్మన్ పదవికి సంబంధించి ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన ప్రస్తుతం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పుట్టపర్తి రూరల్ జడ్పీటీసీ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కూటమి పార్టీల మధ్య జడ్పీ ఛైర్మన్ పదవి జనసేనకు కేటాయిస్తారనే ప్రచారమే నిజమైతే.. చిలకం పేరు సహజంగానే తెరపైకి వస్తోంది. అయితే పార్టీ అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పిస్తుందనేది వేచి చూడాల్సిందే.

పరిటాల శ్రీరామ్ పేరు కూడా రేసులో!

మరోవైపు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, పరిటాల రవీంద్ర రాజకీయ వారసుడిగా గుర్తింపు పొందిన పరిటాల శ్రీరామ్ పేరు కూడా రాజకీయ చర్చల్లో వినిపిస్తోంది. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుమారుడైన ఆయన ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ఈసారి నల్లచెరువు జడ్పీటీసీ స్థానం నుంచి పోటీ చేసి సుమారు నాలుగు వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం ఆయన రాజకీయ ప్రాధాన్యతను మరింత పెంచింది. దీంతో టీడీపీ వర్గాల్లోనూ ఆయన పేరుపై చర్చ సాగుతోంది.

కూటమి ఒప్పందమే అసలు ట్విస్ట్!

ఈ ఇద్దరు నేతల పేర్లు తెరపైకి రావడానికి ప్రధాన కారణం కూటమి పార్టీల మధ్య పదవుల పంపకాలపై సాగుతున్న చర్చలేనని రాజకీయ వర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ మధ్య జరిగిన రాష్ట్రస్థాయి సర్దుబాట్లలో శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ ఛైర్మన్ పదవిని జనసేనకు కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. అదే ప్రచారం రాజకీయ సమీకరణాలకు కొత్త మలుపు ఇచ్చింది. అయితే దీనిపై అధికారికంగా తుది ప్రకటన వెలువడకపోవడంతో అనేక సందేహాలు కొనసాగుతున్నాయి.

పీఠం ఎలా దక్కుతుంది?

జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను ప్రజలు నేరుగా ఎన్నుకోరు. ఎన్నికైన జడ్పీటీసీ సభ్యులు ప్రత్యేక సమావేశంలో ఓటింగ్ ద్వారా ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. ఈ నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య పరస్పర అవగాహన, సభ్యుల మద్దతు, పార్టీ అధిష్ఠానం నిర్ణయం అత్యంత కీలకం కానున్నాయి.

చివరి నిమిషంలో ఏమైనా మలుపు ఉంటుందా?

ఒకవైపు జనసేనకు ఛైర్మన్ పీఠం దక్కుతుందనే ప్రచారం.. మరోవైపు టీడీపీ నుంచి పరిటాల శ్రీరామ్ పేరు వినిపిస్తుండటంతో జిల్లా రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. జనసేనకు పదవి కేటాయిస్తే చిలకం మధుసూదన్ రెడ్డికే అవకాశం దక్కుతుందా? టీడీపీకి అనుకూలంగా సమీకరణాలు మారితే పరిటాల శ్రీరామ్ పేరు తెరపైకి వస్తుందా? లేక కూటమి అధిష్ఠానం చివరి నిమిషంలో మరో పేరును తెరపైకి తెస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

మొత్తానికి తొలి జడ్పీ ఛైర్మన్ పీఠం చుట్టూ రాజకీయ చదరంగం మొదలైనట్లే కనిపిస్తోంది. ఇద్దరు నేతల పేర్లు.. అనేక రాజకీయ సమీకరణాలు.. అధిష్ఠానం చేతిలో తుది నిర్ణయం! అధికారిక ప్రకటన వెలువడే వరకు ఈ పీఠం ఎవరికి దక్కుతుందన్న ఉత్కంఠకు తెరపడేలా లేదు.

ప్రజా తీర్పుతో వైఎస్సార్‌సీపీకి ఘన విజయం

నార్పల నవంబర్ 9 మనం న్యూస్ : మండల అభివృద్ధి, యువతకు మార్గదర్శకత్వం, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 13 ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోగా, మండల వ్యాప్తంగా సుమారు 74 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. మొత్తం పోలైన ఓట్లలో వైఎస్సార్‌సీపీకి 56.84 శాతం ఓట్లు లభించాయని, వెల్లడించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ ఖాదర్ వలీఖాన్ నార్పల సత్యనా రాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఈ విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషి ప్రధాన కారణ మన్నారు. గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు పార్టీ శ్రేణులంతా ఎన్నికలను తమ సొంత కుటుంబ ఎన్నికలుగా భావించి ఐక్యంగా పనిచేశారని తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాల్లోని పెద్దలు, ప్రజలు అందించిన మద్దతు మరువలేనిదన్నారు. జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, సింగనమల నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సాకే శైలజానాథ్ నాయకత్వం, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసమే ఈ విజయానికి బలమని పేర్కొన్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారని వెల్లడించారు. ఎన్నికల విజయంతో బాధ్యత మరింత పెరిగిందని, మండలంలో యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా సన్మార్గంలో నడిపించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని తెలిపారు. మండలంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రజాసంఘాలు, కమ్యూనిస్టులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన ఎంపీటీసీలు, ఎంపీపీ, జెడ్పీటీసీ ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తారని హామీ ఇచ్చారు.











ఎంపీపీ అభ్యర్థి జీనం నరేష్‌కు అభినందనల వెల్లువ

-సన్మానాలతో హోరెత్తిన స్వగ్రామం.. పలు గ్రామాల టీడీపీ శ్రేణుల ఆత్మీయ స్వాగతం
- మంత్రి సవితమ్మ ఆశీస్సులతో మండల పగ్గాలు చేపట్టనున్న నరేష్‌కు ఘన సత్కారం

గోరంట్ల, నవంబర్ 9: మనం న్యూస్: ఎన్నికల్లో విజయం ఒక ఎత్తయితే.. ఆ విజయంతో ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి లభించే ఆదరణ మరో ఎత్తు. గోరంట్ల మండల ఎంపీపీ పీఠాన్ని అధిష్ఠించనున్న జీనం నరేష్‌కు ప్రస్తుతం అదే స్థాయిలో అభిమానం వెల్లువెత్తుతోంది. ఎంపీటీసీగా గెలుపొందిన ఆయనకు స్వగ్రామంలో లభిస్తున్న ఘన స్వాగతం, ఆత్మీయ సత్కారాలు రాజకీయ వర్గాల్లో ప్రత్యేక చర్చనీయాంశంగా మారాయి. వెంకటరమణపల్లి--పులేరు గ్రామపంచాయతీ పరిధి నుంచి ఎంపీటీసీగా విజయం సాధించిన జీనం నరేష్‌కు ఆయన స్వగ్రామమైన జీనంవాండ్లపల్లిలో ఆదివారం అభినందన వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మల్లాపల్లి గడ్డం తండా, నార్సింపల్లి, పుట్టగుండ్లపల్లి, పాలసముద్రం పంచాయితీ ఎంపీటీసీలు మరియు పలు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు నరేష్ స్వగృహానికి చేరుకుని అభినందనలు తెలియజేశారు. గోరంట్ల పట్టణ మూడో ఎంపీటీసీ అభ్యర్థి అలివేలమ్మ భర్త ఈశ్వర్, శివాలయం కాలనీకి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం విడివిడిగా ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు. మరికొన్ని గ్రామాల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు కూడా తమ అభిమానాన్ని చాటుకున్నాయి. మంత్రి సవితమ్మ ఆశీస్సులతో గోరంట్ల మండల పరిషత్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న జీనం నరేష్‌కు లభిస్తున్న ఈ ఆదరణ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఎంపీటీసీగా ప్రజల మద్దతుతో విజయాన్ని అందుకున్న ఆయనకు, ఇప్పుడు ఎంపీపీ పగ్గాలు చేపట్టనున్న నేపథ్యంలో గ్రామగ్రామాన అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల విజయోత్సాహం నుంచి ఆత్మీయ సత్కారాల వరకు సాగుతున్న ఈ అభినందనల పరంపరతో జీనంవాండ్లపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది.



హిందూపురం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం..

– యువకుడు మృతి.. మరొకరికి పరిస్థితి విషమం

హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 09: శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణ సమీపంలోని నందమూరినగర్ వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో హిందూపురం పట్టణంలోని మోడల్ కాలనీకి చెందిన ఇర్ఫాన్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, అదే కాలనీకి చెందిన మరో యువకుడు నూర్ మొహమ్మద్ తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే.. మోడల్ కాలనీకి చెందిన బాబా కుమారుడు ఇర్ఫాన్, అదే కాలనీకి చెందిన మునీర్ భాష కుమారుడు నూర్ మొహమ్మద్ ఇద్దరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో నందమూరినగర్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్దకు చేరుకోగానే ప్రమాదం చోటుచేసుకుంది. బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న ప్రాంతంలో రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన పిల్లర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనలో ఇర్ఫాన్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందగా, నూర్ మొహమ్మద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు క్షతగాత్రుడిని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. కాగా, బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో సరైన ప్రమాద హెచ్చరిక బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయకపోవడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.







సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. నిర్మాణ పనుల వద్ద హెచ్చరిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అనే అంశాలపై కూడా విచారణలో స్పష్టత రావాల్సి ఉంది. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం తెలియాల్సి ఉంది. ఒక యువకుడు మృతి చెందడం, మరో యువకుడు తీవ్రంగా గాయపడటంతో మోడల్ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

గుత్తి నవంబర్ 09 (మనం న్యూస్): గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ 32 వార్డ్ వంకగడ్డ వీధిలో నివాసం ఉండే లక్ష్మమ్మ మృతి చెందారన్న విషయం తెలుసుకొని సోమవారం వారింటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపుతూ మట్టి ఖర్చుల కొరకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని 32 వ వార్డు టిడిపి కౌన్సిలర్ కొనకొండ్ల ప్రమీల అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు కొనకొండ్ల సూరి,బూత్ కన్వీనర్ సూరిబాబు,కె ఎస్ ఎస్ నెంబర్ సురేంద్ర,సుధాకర్ పాల్గొన్నారు.



విజేతలకు ఘన సత్కారం.. ప్రజాసేవకు మరింత బాధ్యత

– పల్లె క్యాంపు కార్యాలయంలో నూతన ప్రజాప్రతినిధులకు అభినందన సభ

– ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం









పుట్టపర్తి, నవంబర్ 9 మనం న్యూస్ : ఎన్నికల సమరంలో ప్రజల మద్దతుతో విజయబావుటా ఎగురవేసిన కూటమి అభ్యర్థులకు పుట్టపర్తిలో ఘన స్వాగతం లభించింది. ఇటీవల నిర్వహించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు. పుట్టపర్తిలోని పల్లె క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఎన్నికల్లో సాధించిన విజయానికి అభినందనలు తెలియజేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల విజయోత్సాహం మధ్య జరిగిన ఈ సన్మాన కార్యక్రమం కూటమి శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

అమ్మవారి సన్నిధిలో భక్తి పరిమళాలు.. లక్ష్మీ పూజలో ఉషశ్రీ చరణ్ కుటుంబం

– కుటుంబ సమేతంగా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు.. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు కలగాలని ప్రార్థన

– ప్రతి ఇంటా సిరుల వెలుగులు.. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని దీపావళి ఆకాంక్షలు





పుట్టపర్తి, నవంబర్ 9, మనం న్యూస్: దీపాల వెలుగులు చీకట్లను తొలగిస్తే.. భక్తి భావం మనసుల్లో ఆనందాన్ని నింపుతుంది. సిరిసంపదలకు ప్రతీకగా భావించే దీపావళి పర్వదినం సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి ఆరాధనతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. పండుగ వేళ కుటుంబ సమేతంగా అమ్మవారిని కొలుస్తూ, ప్రజలందరి శ్రేయస్సును ఆకాంక్షిస్తూ మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని తన కుటుంబ సభ్యులతో కలిసి లక్ష్మీదేవి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నిండాలని ఆకాంక్షించారు. పండుగ అంటే కేవలం దీపాలు వెలిగించడం మాత్రమే కాదు.. ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో ఆత్మీయత, ప్రతి మనసులో ఆశ నింపుకోవడం కూడా. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు తీసుకురావాలని, కష్టాలు తొలగి సిరిసంపదలు వెల్లివిరియాలని ఉషశ్రీ చరణ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

దీపావళి వేళ ఇంట విషాదం.. రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

గుత్తి నవంబర్ 9 (మనం న్యూస్): గుత్తి పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. లచ్చానుపల్లి రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుత్తి పట్టణానికి చెందిన శివకుమార్ (32) అనే యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. గుత్తి పట్టణంలోని కమటం వీధిలో నివాసముంటున్న శివకుమార్ దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కొనుగోలు చేసి, తన అత్తగారి ఊరైన కొంగనపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో లచ్చానుపల్లి రోడ్డులో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ముళ్లపొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రెండు సంవత్సరాల క్రితం గుంతకల్లు మండలం కొంగనపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వరమ్మను వివాహం చేసుకున్నాడు. పండుగ రోజున జరిగిన ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



కూటమి హవా.. 22 ఎంపీటీసీల్లో 19 స్థానాలు కైవసం

– మూడు స్థానాలకే పరిమితమైన వైఎస్సార్‌సీపీ..

– మిగతా స్థానాల్లో టీడీపీ అభ్యర్థుల విజయఢంకా

గోరంట్ల, నవంబర్ 9, మనం న్యూస్ : ఎన్నికల బరిలో అభ్యర్థుల పోటీ ఎంత ఉత్కంఠగా సాగినా.. అంతిమంగా ఓటరు ఇచ్చిన తీర్పే రాజకీయ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుంది. గోరంట్ల మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా నిలిచాయి. మొత్తం 22 స్థానాల్లో 19 స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా మండల రాజకీయాల్లో కూటమి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. వైఎస్సార్‌సీపీ మూడు స్థానాలకే పరిమితం కావడం ఈ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పరిణామంగా నిలిచింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ ప్రకాష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మొత్తం 22 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఎన్నికల ఫలితాల ప్రొఫార్మాలో విజేతల వివరాలు వెల్లడయ్యాయి. ఇందులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు 19 స్థానాల్లో విజయం సాధించగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు మూడు స్థానాలను దక్కించుకున్నారు. దీంతో మండల పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నట్లయింది. బూదిలి నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి జె. నాగజ్యోతి, గంగంపల్లి నుంచి టీడీపీ అభ్యర్థి జితేంద్ర నాయక్ విజయం సాధించారు. గోరంట్ల–1 నుంచి కక్కల రఘునాథ రెడ్డి, గోరంట్ల–2 నుంచి దేవాంగం శ్రీనివాసులు, గోరంట్ల–3 నుంచి జె. అలివేలమ్మ టీడీపీ తరఫున గెలుపొందారు. గోరంట్ల–4 నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శంకరప్ప, గోరంట్ల–5 నుంచి ఎస్. షహీదా, గోరంట్ల–6 నుంచి నందిని విజయం సాధించారు. అదేవిధంగా గౌనివారిపల్లి నుంచి జంగం విజయలక్ష్మి, కమ్మవారిపల్లి నుంచి వి. లక్ష్మీదేవి, కొండాపురం నుంచి కుక్కల కవిత, మలసముద్రం నుంచి బి. రంగయ్య, మల్లాపల్లి నుంచి దేవరపల్లి భారతి, నర్సింహపల్లి నుంచి గొల్ల నాగభూషణ, పాలసముద్రం నుంచి కొలిమి సంధ్య, పుట్టగుండ్లపల్లి నుంచి ఎం. శారదాబాయి టీడీపీ అభ్యర్థులుగా విజయం సాధించారు. మందలపల్లి నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పి.ఎం. కృష్ణవేణి గెలుపొందగా, రెడ్డిచెరువుపల్లి నుంచి చిందాసనగరి నిడిమామిడప్ప, వడిగేపల్లి నుంచి సన్నప్ప, వానవోలు–1 నుంచి ఎ. లక్ష్మీనారాయణ, వానవోలు–2 నుంచి ఉగ్రరాపు ఆదినారాయణప్ప, వెంకటరమణపల్లి నుంచి జి. నరేష్ కుమార్ టీడీపీ అభ్యర్థులుగా విజయం సాధించారు. 22 స్థానాల ఎన్నికల ఫలితాల్లో 19 స్థానాలు ఒకవైపు, మూడు స్థానాలు మరోవైపు నిలవడంతో గోరంట్ల మండల రాజకీయాల్లో కూటమి బలం స్పష్టంగా ఆవిష్కృతమైంది. ఈ ఆధిక్యం కేవలం ఎన్నికల విజయానికే పరిమితం కాకుండా, రానున్న మండల పరిషత్ రాజకీయాల్లోనూ కీలకంగా మారనుంది. ప్రజలు అందించిన ఈ అవకాశాన్ని అభివృద్ధి పనుల ద్వారా నిలబెట్టుకోవడమే నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ముందున్న అసలైన బాధ్యతగా నిలుస్తోంది.

ప్రభుత్వ హాస్పిటల్‌లో గర్భిణులకు అన్నదానం

అమడగూరు నవంబర్ 9 మనం న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్నదాన కార్యక్రమంశ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం వారి ఆధ్వర్యంలో అమడగూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల 9 వ తేదీన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆ కార్యక్రమంలో టమోటా రైస్ ,కూర్మ,మజ్జిగ,అరటిపండు,బ్రెడ్ మరియు అరటిపండు గర్భిణీ స్త్రీలకు ఏర్పాటు చేసారు. దాదాపు ఒక సంవత్సరం నుంచి ఈ కార్యక్రమం జరుపుతున్నారు.ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి గారు,ఆశ్రమంలో ఉన్న వృద్ధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రతి నెల 9 తేదీన జరుగుతుందని ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి తెలియజేశారు.



జెండా నిర్మాణానికి ఈ దుస్థితా.. అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

- త్రివర్ణ పతాకానికి గౌరవం కరువు.. జెండా నిర్మాణంపై ఏపుగా పెరిగిన గడ్డి, చుట్టూ చెత్తాచెదారం

- గతంలో ఫిర్యాదు చేసినా మారని పరిస్థితి.. తాత్కాలిక శుభ్రతతో సరిపెడతారా,శాశ్వత పరిష్కారం చూపరా







హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 09: దేశ గౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన జాతీయ త్రివర్ణ పతాక నిర్మాణం.. అధికారుల నిర్లక్ష్యంతో అపరిశుభ్రతకు నిలయంగా మారడం విమర్శలకు తావిస్తోంది. జాతీయ జెండా అంటే దేశ గౌరవం, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. అలాంటి జెండా నిర్మాణం నిర్వహణ లేక గడ్డితో కప్పుకుపోయి, చెత్తాచెదారం మధ్య కనిపిస్తుంటే బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. హిందూపురం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా చెరువు కట్టపై ఏర్పాటు చేసిన భారత త్రివర్ణ పతాక నిర్మాణం ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. నిర్మాణంపై పెద్ద ఎత్తున గడ్డి పెరగడంతో పాటు, సమీపంలో మున్సిపల్ చెత్త వాహనాల ద్వారా చెత్త నిర్వహణ చేపడుతుండటంతో గాలికి చెత్త, ధూళి ఎగిరి నిర్మాణంపై పడుతున్నాయని హిందూపురం సాయి ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్య నిన్నమొన్నటిది కాదని, గత ఏడాది కూడా ఇదే పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అప్పట్లో అధికారులు తాత్కాలికంగా శుభ్రం చేయించినప్పటికీ, కొద్దికాలానికే పరిస్థితి మళ్లీ మొదటికొచ్చిందని పేర్కొన్నారు. జాతీయ గౌరవానికి సంబంధించిన నిర్మాణం విషయంలో ఇంతటి నిర్లక్ష్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో తాజాగా మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కేవలం ఫిర్యాదు వచ్చినప్పుడు శుభ్రం చేసి చేతులు దులుపుకోవడం కాకుండా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. జెండా నిర్మాణాన్ని కొనసాగించాలనుకుంటే నిరంతర నిర్వహణకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని, నిర్వహణ సాధ్యం కాని పక్షంలో గౌరవప్రదంగా తొలగించడం లేదా తగిన ప్రత్యామ్నాయంతో పునర్నిర్మించడంపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ జెండా గౌరవం ఒక్కరోజు కార్యక్రమాలకో, జాతీయ పర్వదినాలకో పరిమితం కాకూడదు. ఏడాది పొడవునా దాని గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉంది. ఫిర్యాదులు వచ్చినప్పుడే స్పందించి మళ్లీ నిర్లక్ష్యం చేయడం కాకుండా.. జెండా నిర్మాణానికి శాశ్వత నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని హిందూపురం సాయి కోరారు.

పదవులు ఆశించలేదు.. పార్టీ సేవే లక్ష్యం

- బేవినహళ్లి ఎంపీటీసీ అంజినరెడ్డి



హిందూపురం (మనం న్యూస్) నవంబరు 09: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారకరామారావు పార్టీ స్థాపించిన ప్పుడు నేను ఓటు హక్కును వినియోగిం చుకొని అప్పటి నుండి క్రియాశీలక సభ్యత్వం తీసుకొని నేటి వరకు టిడిపి అభిమానిగా ఉంటూ పార్టీకి సేవలు అందించడం జరిగిందని బేవినహళ్లి ఎంపీటీసీ నక్కలపల్లి అంజినరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. 1982 నుండి ప్రతి ఎన్నికలలోనూ టిడిపి ఏజెంట్గా పనిచేసే అవకాశం దొరికినందుకు గర్విస్తున్నానన్నారు. పార్టీ నుండి ఏ పదవిని ఆశించలేదని ప్రస్తుతం పార్టీ ఎంపీటీసీగా అభ్యర్థిగా అవకాశం కల్పించడంతో బేవినహళ్లి గ్రామపంచాయతీ ప్రజలు 610 ఓట్ల అఖండ మెజార్టీతో గెలిపించినందుకు ఈ సెగ్మెంట్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషిచేసి వారి రుణం తెలుసుకుంటానని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి యువనేత నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారన్నారు.హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారం తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తా. అదే విధంగా సర్పంచ్గా టిడిపి మద్దతు తెలిపిన అభ్యర్థిని గెలిపించుకుంటామని తెలిపారు. ఓటర్లు ప్రత్యక్ష ఎన్నికలలో ఎన్నుకొన్న ఎంపీటీసీలకు నిధులు -- విధులు కల్పించడానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శాసనసభలో ప్రస్తావనకు తీసుకురావాలని కోరారు. ఎంపీటీసీ అభ్యర్థిగా సీటు కేటాయించి గెలుపుకు అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా బేవినహళ్లి ప్రజలకు, కూటమి శ్రేణులకు నా ప్రత్యేక ధన్యవాదములని ఎంపీటీసీ అంజనరెడ్డి వెల్లడించారు.



-గ్రామీణుల్లో చైతన్యం తీసుకురావాలి.

- హిందూపురం పెనుకొండలో ఘనంగా న్యాయ సేవాధికారి సంస్థ దినోత్సవం

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 09: మనిషి పుట్టుక నుండి మరణం వరకు ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని, ప్రతి ఒక్కరూ అదనపు జిల్లా జడ్జి వి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవాధికారి సంస్థ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్నపాటి సమస్యలకు న్యాయస్థానాలు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురికాకుండా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు న్యాయసేవాధికారి సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ న్యాయసేవాధికార సంస్థ ద్వారా చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు అర్హత ఉన్న వారందరికీ న్యాయ సహాయం అందించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం ద్వారా ఇరు వర్గాలతో సామరస్యంగా చర్చించి కేసులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దీనివల్ల న్యాయవాదులకు ఎలాంటి నష్టం ఉండదని, వీటిపై కక్షిదారులకు సైతం అవగాహన కల్పించాలన్నారు. సామాజిక సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను కూడా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందనిఇు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పారా లీగల్ వాలంటీర్లు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తరచూ సమావేశాలను ఏర్పాటు చేసి చట్టాలు, న్యాయ సంబంధ విషయాలపై చర్చించి చైతన్యం తీసుకురావాలని న్యాయమూర్తి సూచించారు. పారా లీగల్ వాలంటీర్లకు న్యాయవాదుల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ఇప్పటికే ఎన్నో సామాజిక సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. అలాంటి వాటిపై న్యాయవాదులు కూడా దృష్టి సారించాలన్నారు. అదే విధంగా పెనుకొండ కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవాధికారి సంస్థ దినోత్సవాన్ని న్యాయమూర్తులు బుజ్జప్ప, రాకేష్ నేతృత్వంలో ఘనంగా జరుపుకొన్నారు.ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంత గోపాలకృష్ణ, ఏజిపి రామచంద్రప్ప, న్యాయవాదులు రాజశేఖర్, సిద్దు, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజురెడ్డి , లోక్ అదాలత్ పీయల్వీలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బేతపల్లి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం

- సీఐ ధరణి కిషోర్

గుత్తి నవంబర్ 09 (మనం న్యూస్): గుత్తి మండల పరిధిలోని బేతపల్లి గ్రామం నందు సిఐ ధరణి కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని అందులో భాగంగా సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి మరియు ఇల్లీగల్ ఆక్టివిటీస్ ఏమన్నా నిర్వహిస్తూ ఉంటే వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని వారు తెలియజేశారు. గ్రామ ప్రజలు ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశించి గ్రామంలో సంచరిస్తూ ఉంటే వారిని గమనించి మీకు వారిపై అనుమానాలు ఉంటే వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని వారు తెలియజేశారు.పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి గొడవలకు పోకుండా ఉండాలని అలా ఎవరైనా దౌర్జన్యాలకు కానీ గొడవలకు గాని వెళితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ ఎల్,పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలి



గుత్తి,నవంబర్ 9 (మనం న్యూస్): సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఆరో అదనపు జిల్లా జడ్జి బాబు నాయక్ సూచించారు. సోమవారం గుత్తి పట్టణంలోని స్థానిక కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ ఆరో అదనపు జిల్లా జడ్జి బాబు నాయక్, సీనియర్ సివిల్ జడ్జి కాశీ విశ్వనాథ చారి హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి బాబు నాయక్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయ సేవలు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా పేదలు, ఆర్థికంగా వెనుకబడినవారు, మహిళలు, పిల్లలు, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడమే న్యాయ సేవా సంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు.అదేవిధంగా అప్పీల్‌కు అవకాశం లేని వారు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం కోసం లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఏజీపీ పక్రు భాష, న్యాయవాదులు చలపతి, నూర్ మహమ్మద్, చంద్రశేఖర్, గంగాధర్ కుమార్, నవీన్ తదితరులతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.